తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 195 శనివారం 21 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial



విద్యార్థులు ఉద్యోగులుగా కాదు
పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్సే ప్రధాన శత్రువని.. బీజేపీ పోటీ కాదు'
- హిందువులను ఒకటి చేయడానికి మోదీ, అమిత్ షా ప్రయత్నం
- అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగుతున్న కాంగ్రెస్
- తెలంగాణ విద్యార్థులు ఉద్యోగాలు చేయడమే కాదు.. సంస్థలు స్థాపించాలి
- తెలంగాణలో ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్ క్యాంపస్‌లు



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 20 :

కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు వెళ్తోందని వెల్లడించారు. దేశ జనాభాలో 15 శాతం ఉన్న వాళ్లను కూడా కలుపుకుని వెళ్లాల్సిందే అని చెప్పుకొచ్చారు. బీజేపీ మైనారిటీ రిజర్వేషన్లను ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల కోసం పనిచేస్తోందన్నారు.ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య 100వ పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు విద్యానగర్‌లోని రామయ్య నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి.. ఆయనకు విషెస్ తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో అందే విద్య.. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అందించాలని నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లోని 27 లక్షల విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతం కూడా పెరిగిందన్నారు. పదో తరగతి తర్వాత డ్రాప్ అవుట్స్ బాగా ఉన్నాయని చెప్పారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడం కోసం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని అన్నారు.స్కిల్స్ యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా వ్యవహరిస్తున్నారని.. ఇక్కడ చదువుకునే వాళ్లకు వంద శాతం ఉద్యోగాలు లభిస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఐటీఐల్లో పాతకాలం చదువులే కొనసాగుతున్నాయని.. అందుకే ఐటీసీలుగా మార్చామని వివరించారు. ఐటీసీల కోసం నాలుగు వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని.. ఇందులో టాటా సంస్థ 86 శాతం ఖర్చు పెడుతోందని అన్నారు. - మిగతా 2 లో



నా ఎత్తు, కేటీఆర్ గడ్డం గురించేనా నీ పంచాయితీ?

- సీఎం రేవంత్ ప్రసంగంపై భగ్గుమన్న హరీశ్
- సిద్దిపేట సభలో సీఎం రేవంత్ వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యమిచ్చారన్న హరీశ్
- కరవు నుంచి దృష్టి మళ్లించేందుకే సీఎం అసత్యాలు, దూషణలకు దిగారని ఆరోపణ
- అబద్ధాల ప్రసంగాలు చేస్తున్నందుకు రేవంత్ ముక్కు నేలకు రాయాలని డిమాండ్

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 20 :

సిద్దిపేటలో నిర్వహించిన ఇందిరమ్మ జీవిత బీమా సభ అట్టర్ ప్లాప్ కావడంతో - మిగతా 2 లో

రాజకీయ కక్షల కోసం
మహిళను అవమానిస్తారా?



- అసదుద్దీన్ ఒవైసీపై టీపీసీసీ చీఫ్ ఫైర్!
- రాజకీయ కక్షలకు మహిళను లక్ష్యంగా చేసుకుంటారా?
- కోట నీలిమపై వ్యాఖ్యలు సరికాదు
- ఒవైసీ వెంటనే క్షమాపణ చెప్పాలి

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 20 :

టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కోట నీలిమపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ - మిగతా 2 లో



చంద్రుడిపై బంగాళాదుంపల సాగు

- వ్యోమగాముల ఆహార భద్రతకు కీలక ముందడుగు!
- చంద్రుడి మట్టి నమూనాల్లో బంగాళాదుంపల విజయవంతమైన సాగు
- నాసా మద్దతుతో ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ పరిశోధకుల కీలక ప్రయోగం
- సేంద్రియ ఎరువుతో కలిపిన మట్టిలో భూమితో సమానంగా దిగుబడి
- దీర్ఘకాలిక అంతరిక్ష యాత్రల్లో వ్యోమగాములకు ఆహారం అందించడమే లక్ష్యం
- పండిన దుంపల్లో పోషకాలు భద్రం.. కొన్ని భార లోహాలపై తదుపరి పరిశీలన

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 20 :

మానవుడు చంద్రుడిపై స్థిర నివాసం ఏర్పాటు చేసుకునే దిశగా జరుగుతున్న పరిశోధనల్లో మరో కీలక ముందడుగు పడింది. చంద్రుడి ఉపరితలంపై ఉండే మట్టిని పోలిన - మిగతా 2 లో

డ్రగ్స్ రహిత
భారత్ నిర్మాణమే లక్ష్యం



- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- డ్రగ్స్ రహిత భారత్‌కు ప్రజల భాగస్వామ్యం అవసరం
- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం కావాలి
- మాదకద్రవ్యాలపై సమష్టి పోరాటం చేయాలి
- సామాజిక, ఆధ్యాత్మిక, విద్యాసంస్థలు చొరవ చూపాలి

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 20 :

డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణం కోసం సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం పెరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చేపట్టే కార్యక్రమాలు సాధారణ, నామమాత్రపు చర్యలకే పరిమితం కాకూడదని అన్నారు.ఈ ప్రయత్నాల్లో - మిగతా 2 లో



ఏపీలో చిన్న అణు రియాక్టర్లతో విద్యుత్

- ఎస్ఎంఆర్ సాంకేతికతపై ప్రభుత్వ దృష్టి
- థర్మల్‌కు ప్రత్యామ్నాయంగా ఎస్ఎమ్ఆర్ అణు విద్యుత్
- ఏపీ ప్రభుత్వ అధికారిక ఆమోదం, జీవో విడుదల
- కాలం చెల్లిన థర్మల్ ప్లాంట్లలో ఏర్పాటుకు పరిశీలన
- ఏపీజెన్‌కో ప్రతిపాదనలకు సర్కారు పచ్చజెండా
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యానికి సైతం అనుమతి

తొలివార్త,అమరావతి, నవంబర్ 20 :

థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా అత్యాధునిక అణు విద్యుత్ ఉత్పత్తి వైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ సాంకేతికత ఆధారంగా రాష్ట్రంలో అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటు అవకాశాలను - మిగతా 2 లో

శత్రువులను గడగడలాడించే అమెరికా ఫైటర్ జెట్

- ఎఫ్-22 రాప్టర్ యుద్ధ విమానాల కోసం పాతతరం మెమరీ కార్డులను వెతుకుతున్న అమెరికా
- డేటా బదిలీకి కనీసం 256 ఎంబీ సామర్థ్యమున్న పీసీఎంసీఐఏ, కాంపాక్ట్ ఫ్లాష్ కార్డుల అవసరం
- మిషన్ రూట్లు, రేడియో సెట్టింగులను విమాన వ్యవస్థలోకి లోడ్ చేసేందుకు వీటి వినియోగం
- 1980 నాటి ఎఫ్ఏటీ16 ఫైల్ సిస్టమ్ ఫార్మాట్‌కు మాత్రమే ప్రాధాన్యం

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 20 :

ఆకాశాన్ని శాసించే అమెరికా అగ్రశ్రేణి యుద్ధ విమానం... శత్రువుల రాడార్లకు చిక్కని అత్యాధునిక ఐదో మిగతా 2 లో





ఏపీ జడ్పీ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం

- 28 స్థానాల్లో ఏకంగా 27 కైవసం!
- టీడీపీకి 22 జడ్పీ ఛైర్మన్ స్థానాలు
- జనసేనకు 4, బీజేపీకి ఒక స్థానం
- వైసీపీకి దక్కిన ఏకైక అల్లూరి జిల్లా
- ఛైర్మన్, వైస్ ఛైర్మన్ వివరాలు ఈసీ ప్రకటన

తొలివార్త,అమరావతి, నవంబర్ 20 :

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో అధికార కూటమి విజయదుందుభి మోగించింది. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌ల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులకు జరిగిన పరోక్ష ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 28 జడ్పీ పీఠాల్లో ఒక్క అల్లూరి జిల్లా మినహా మిగిలిన 27 జిల్లాలను కూటమి తన ఖాతాలో వేసుకుని గ్రామీణ ప్రాంతాల్లో తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది.రాష్ట్ర - మిగతా 2 లో

ఖనిజ సంపదే రాష్ట్రానికి బలం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఏపీఎండీసీని అత్యున్నత స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దాలి
- గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు
- మైనింగ్ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలి
- రాష్ట్రంలో కొత్త ఖనిజ నిక్షేపాల గుర్తింపు, వాటి సమర్థ వినియోగం, ఆదాయార్జన అవకాశాలపై చర్చించారు
- ఐపీవో ప్రక్రియకు సీఎం చంద్రబాబు ఆదేశం
- కొత్త ఖనిజ నిక్షేపాల గుర్తింపునకు ఐదేళ్ల ప్రణాళిక



తొలివార్త,అమరావతి, నవంబర్ 20 :

రాష్ట్ర ఖనిజ సంపదను భవిష్యత్ తరాలకు విలువైన ఆస్తిగా మలచడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీఎండీసీని ఎన్ఎండీసీ తరహాలో అత్యున్నత స్థాయి మైనింగ్ సంస్థగా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు. ప్రైవేట్ ఏజెన్సీల సహకారం తీసుకోవాలని సూచించారు. ఖనిజ వనరులను కేవలం ఆదాయార్జనకు పరిమితం చేయకుండా వాటి విలువను పెంచి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వినియోగించాలని స్పష్టం చేశారు. గనుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో కొత్త ఖనిజ నిక్షేపాల గుర్తింపు, వాటి సమర్థ వినియోగం, ఆదాయార్జన అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలోని ఖనిజ వనరులు ఇక్కడే వినియోగంలోకి వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఖనిజ అన్వేషణ, వేలం ప్రక్రియను వేగవంతం చేసేందుకు వచ్చే - మిగతా 2 లో



సంపాదకీయం

ప్రవాసులకు ప్రోత్సాహకాలు ఏవీ?

విదేశాలలో జీవనోపాధి పొందుతున్న భారతీయులు తమ ఆర్జనతో మాతృదేశాన్ని అనితర సాధ్యంగా ఆదుకుంటున్నారు. వివిధ సందర్భాలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలమైనప్పుడు, ఇతర దేశాలతో పోల్చితే ఆ సంక్షోభాల తీవ్రత భారత్‌పై పెద్దగా ఉండకపోవడానికి కారణం ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపే నిధులే. ఇది ఎవరూ నిరాకరించలేని వాస్తవం.ప్రవాస భారతీయులలో ప్రత్యేకించి, చిన్నాచితకా పనులు చేసుకోవడానికి అరేబియా గల్ఫ్ దేశాలకు వచ్చినవారు తమ కుటుంబాలకు పంపుతున్న నిధుల వాటా ఎక్కువగా ఉంటోంది. ఇది నిజం. భారత్‌కు సమకూరుతున్న విదేశీ మారకద్రవ్యంలో సగానికి పైగా ఎడారి దేశాల నుంచి వస్తుండగా మిగిలిన సగం అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా వస్తున్నట్లు రిజర్వు బ్యాంకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.స్వదేశంలో ఉద్యోగావకాశాలు లేకపోవడంతో మెరుగైన ఉపాధికి విదేశాలకు వలస వెళ్తున్న యువ భారతీయుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తదనుగుణంగా వారు తమ కుటుంబాలకు పంపిస్తున్న నిధులూ పెరుగుతున్నాయి. 2012 సంవత్సరంలో మూడు లక్షల కోట్ల రూపాయలు పంపించిన ప్రవాస భారతీయులు, 2026లో ఇప్పటిదాకా రూ.12.8 లక్షల కోట్లు పంపించినట్లు అధికారిక గణాంకాలు సూచిస్తున్నాయి. ప్రవాసులు పంపిస్తున్న నిధులను అధికమొత్తంలో అందుకుంటున్న రాష్ట్రాలలో తెలంగాణ నాల్గవ స్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ ఆరవ స్థానంలో ఉంది.దేశ ఆర్థిక వ్యవస్థకు సవాళ్లు ఎదురైన ప్రతిసారీ దాన్ని గట్టెక్కించింది ప్రవాస భారతీయులే. మన పాలకులు ఎందుకనో ఈ వాస్తవాన్ని బాహాటంగా అంగీకరించడం లేదు. భారతదేశ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో ప్రవాసులు పంపే నిధుల వాటా ఇంచుమించు 3శాతం అని అధికారిక నివేదికలే వెల్లడిస్తున్నాయి. అయినా ప్రభుత్వాలు ప్రవాసుల వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదు!ఉభయ తెలుగు రాష్ట్రాలతో సహా దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రమూ సగర్వంగా చెప్పుకునే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)తో పోల్చితే ప్రవాస భారతీయులు పంపే నిధులే ఎక్కువ. తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటి వరకు ప్రవహించిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 3 బిలియన్ డాలర్లు కాగా, ఆ రాష్ట్రానికి చెందిన ప్రవాసులు ఒక్క సంవత్సరంలో పంపించిన మొత్తం నిధులు 12 బిలియన్ డాలర్లు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ఎఫ్‌డీఐలు ఒక బిలియన్ డాలర్లకు మించకపోగా, ప్రవాసాంధ్రులు ఒక్క సంవత్సరంలో పంపించిన నిధులు 6.6 బిలియన్ డాలర్లు.భారతదేశ స్థూల దేశీయోత్పత్తిలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వాటా 1శాతానికి మించి లేదని కూడా అధికారిక గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. స్టాక్ మార్కెట్‌లో ఏ మాత్రం ఒడుదుడుకులు చోటుచేసుకున్నా ఆ ఎఫ్‌డీఐలు సైతం క్షణాలలో దేశం దాటి వెళ్లిపోతాయి. పెట్టుబడులు తీసుకువచ్చే ఒక విదేశీ కంపెనీకి మన ప్రభుత్వాలు ఎర్రతివాచీ పరిచి స్వాగతిస్తున్నాయి. అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. పన్ను రాయితీలతో పాటు భూ పందేరమూ చేస్తున్నాయి. ఏదో ఒక విదేశీ సంస్థ ప్రతినిధులు మన మంత్రులతో సమావేశమై సంప్రదింపులు జరపడం గురించిన వార్తలు ఫొటోలతో సహా నిత్యం పత్రికల్లో కనిపిస్తుంటాయి మరి.తాత్కాలిక విదేశీ పెట్టుబడుల కంటే మూడింతలు ఎక్కువగా శాశ్వత నిధులను తీసుకువచ్చే ప్రవాస భారతీయులను మన పాలకులు సరిగ్గా పట్టించుకోవడం లేదు. అసలు వారి గురించి కనీసం తెలుసుకునే ప్రయత్నం కూడా చేయరు. ఇదేమి వైపరీత్యం! విచారకరమైన విషయమేమిటంటే దేశ ఆర్థికాభివృద్ధిలో తమ పాత్ర ఏమిటో సగటు ప్రవాసులకు సైతం తెలియదు, అటువంటి అవగాహనశక్తి వారికి లేదు. అభివృద్ధి చెందిన దేశాలు సైతం తమ కష్టకాలంలో విదేశీ మారకద్రవ్యాన్ని సమకూర్చుకునేందుకు నానా కష్టాలు పడుతుంటాయి. భారత ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయకుండానే విదేశాలలోని భారతీయ శ్రామికులు, వృత్తి నిపుణులు మొదలైనవారు మాతృదేశానికి విదేశీ మారకద్రవ్యాన్ని దండిగా సమకూరుస్తున్నారు. జీడీపీలో 1శాతం కూడా ఉండని విదేశీ పెట్టుబడులకు సర్వం దాసోహమంటున్న దేశీయ ప్రభుత్వాలు, మూడు శాతానికి పైగా నిధులు తీసుకువస్తున్న ప్రవాసులను నిరాదరిస్తున్నాయి. ప్రోత్సాహం దేవుడికెరుక, కనీసం ప్రవాస భారతీయ పెట్టుబడిదారుల సాధకబాధకాలనూ వినడం లేదు. వినేందుకు శ్రద్ధ చూపడం లేదు. పెరటి చెట్టు వైద్యానికి పనికిరాదు అనే నానుడి తెలుగు ప్రవాసుల విషయంలో మరింత నిజం.

ఖనిజ సంపదే రాష్ట్రానికి బలం

మొదటిపేజీ తరువాయి - ఐదేళ్ల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ఏపీఎండీసీని స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేసేందుకు సీఎం ఆమోదం తెలిపారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఐపీఓకు వెళ్లేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. సంస్థ ఈక్విటీ విలువ ఆధారంగా ఐపీఓ ప్రక్రియ చేపట్టాలని నిర్దేశించారు. ఈ మేరకు ప్రతిపాదనలను అధికారులు సమర్పించారు.ఏపీ రేర్ ఎర్త్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం ఆమోదం తెలిపారు. రేర్ ఎర్త్ ఖనిజాల అన్వేషణతో పాటు అదనపు విలువ కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖనిజ నిక్షేపాల గుర్తింపునకు ఆధునిక పద్ధతులు వినియోగిస్తున్నామన్న అధికారులు 74 వేల 860 చదరపు కిలోమీటర్ల పరిధిలో 582 మినరల్



పొటెన్షియల్ ఏరియాలను గుర్తించినట్లు తెలిపారు. వీటిని 209 క్లస్టర్లుగా విభజించినట్లు ముఖ్యమంత్రికి వివరించారు. పెండింగ్‌లోని క్వారీ లీజు దరఖాస్తులు, రెన్యువల్స్ పరిష్కారంపైనా చర్చించారు. 6 వేల 500 క్వారీ లీజు దరఖాస్తులు, 223 రెన్యువల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. వీటి పరిష్కారానికి గడువు పొడిగించే ప్రతిపాదనలను అధికారులు పరిశీలనకు తీసుకొచ్చారు. ఈ దరఖాస్తులు, రెన్యువల్స్ పరిష్కారమైతే ప్రభుత్వానికి సుమారు 400 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాపైనా ఏపీఎండీసీ దృష్టి పెట్టింది. ఒడిశా, ఝార్ఖండ్‌లోని 3 బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొంటోంది. ఈ మూడు బ్లాకుల్లో కలిపి 1,774.6 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

ఏపీ జడ్పీ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం

ఎన్నికల సంఘం ప్రకటించిన వివరాల ప్రకారం, కూటమి భాగస్వామ్య పక్షాల్లో తెలుగుదేశం పార్టీ అత్యధికంగా 22 జడ్పీ ఛైర్మన్ పదవులను కైవసం చేసుకుంది. జనసేన పార్టీ 4 స్థానాలను, భారతీయ జనతా పార్టీ ఒక స్థానాన్ని దక్కించుకున్నాయి. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్‌కే పరిమితమైంది. అల్లూరి జడ్పీ ఛైర్‌పర్సన్‌గా వైసీపీ అభ్యర్థి వంతల శాంతి ఎన్నికయ్యారు. జిల్లాల వారీగా ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎంపిక ప్రక్రియ విజయవంతంగా ముగియడంతో పాటు, ఎన్నికైన వారి పేర్లు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీల అధికారిక జాబితాను రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జిల్లా పరిషత్ పాలకవర్గాల ఎన్నికల ఘట్టం అధికారికంగా పూర్తయింది.

శత్రువులను గడగడలాడించే అమెరికా ఫైటర్ జెట్



మొదటిపేజీ తరువాయి - తరం స్టీల్త్ ఫైటర్ జెట్... గంటకు వేల మైళ్ల వేగంతో దూసుకెళ్లే ఎఫ్-22 రాప్టర్‌ను నడపాలంటే ఇప్పుడు సాంకేతిక ప్రపంచం ఎప్పుడో మరిచిపోయిన ఒక పాత వస్తువు కావాలి. ఆధునిక స్మార్ట్‌ఫోన్‌లో నాలుగైదు ఫోటోలు పట్టేంతటి మెమరీ కూడా లేని 256 ఎంబీ మెమరీ కార్డుల కోసం ఇప్పుడు అగ్రరాజ్యం వెతుకులాట ప్రారంభించింది.ఎఫ్-22 రాప్టర్ యుద్ధ విమానంలో మిషన్ సమాచారాన్ని ఫీడ్ చేయడానికి నేటికీ తొంభైల కాలం నాటి రిమూవబుల్ ఫ్లాష్ మెమరీ కార్డులనే వినియోగిస్తున్నారు. ఫైటర్ జెట్‌లోని డేటా ట్రాన్స్‌ఫర్ కార్ట్రిడ్జ్ (డీటీసీ) వ్యవస్థలో ఈ కార్డులు కీలకం. టేకాఫ్‌కు ముందు ఫ్లైట్ రూట్లు, రేడియో ఫ్రీక్వెన్సీ సెట్టింగ్స్, శత్రు ముప్పునకు సంబంధించిన డేటాను గ్రౌండ్ సిస్టమ్స్ నుంచి విమానంలోకి ఎక్కించేందుకు, అలాగే మిషన్ పూర్తయ్యాక ఫ్లైట్ వివరాలను రీడ్ చేయడానికి పైలట్లు వీటిపైనే ఆధారపడుతున్నారు.ప్రస్తుతం విపణిలో వందల గిగాబైట్లు, టెరాబైట్ల సామర్థ్యం ఉన్న స్టోరేజ్ డివైజ్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ, రాప్టర్‌కు మాత్రం పాత కార్డులే కావాలి. కనీసం 256 ఎంబీ సామర్థ్యం ఉన్న పీసీ స్టాండర్డ్ 95 టైప్-2 ఫ్లాష్ కార్డులు లేదా ప్యాసివ్ అడాప్టర్లతో కూడిన కాంపాక్ట్ ఫ్లాష్ (సీఎఫ్) కార్డులను సరఫరా చేయగల అమెరికన్ కంపెనీల కోసం అమెరికా ఎయిర్ ఫోర్స్ తాజాగా నోటీసు జారీ చేసింది. ఆధునిక చిప్‌లు విమానంలోని పాత హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్‌కు సరిపోకపోవడమే దీనికి ప్రధాన కారణం.ఈ మెమరీ కార్డులు ప్రభుత్వ హోస్ట్ సిస్టమ్‌తో సమన్వయం కావడంతో పాటు, 1980ల నాటి ఫైల్ అలోకేషన్ టేబుల్ (ఎఫ్ఏటీ16) ఫార్మాట్‌లో ప్రీ-ఫార్మాట్ అయి ఉండాలని ఎయిర్ ఫోర్స్ నిర్దేశించింది. ఏవియానిక్స్ వ్యవస్థలతో సంపూర్ణ అనుకూలత సాధించడానికే ఈ నిబంధన విధించారు. తాజా అవసరాల కోసం ఎయిర్ ఫోర్స్ మార్కెట్ పరిశోధన ప్రారంభించింది. అర్హత గల సంస్థలు 2026 డిసెంబరు 1లోగా వివరాలు సమర్పించాలని కోరింది. 2030 వరకు ఈ రాప్టర్లను సేవల్లో కొనసాగించాలనే యోచనలో ఉన్న పెంటగాన్‌కు, ఈ పాతకాలపు విడిభాగాలను సంపాదించడం ఇప్పుడు ఒక సరికొత్త సవాలుగా మారింది.

చంద్రుడిపై బంగాళాదుంపల సాగు

మొదటిపేజీ తరువాయి - పదార్థంలో బంగాళాదుంపలను విజయవంతంగా పండించి శాస్త్రవేత్తలు చరిత్ర సృష్టించారు. భవిష్యత్తులో చంద్రుడిపైకి వెళ్లే వ్యోమగాములకు అక్కడే ఆహారాన్ని ఉత్పత్తి చేసేందుకు ఈ ప్రయోగం మార్గం సుగమం చేస్తోంది. నాసా మద్దతుతో ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు జరిపిన ఈ అధ్యయనం వివరాలు 'ఎన్‌పీజే మైక్రోగ్రావిటీ' అనే సైన్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.పరిశోధకులు 'మోదోక్' అనే బంగాళాదుంప రకాన్ని ఎంచుకుని, చంద్రుడిపై ఉండే మట్టిని పోలిన ఐదు రకాల నమూనాల్లో ప్రయోగాలు జరిపారు. చంద్రుడి మట్టిలో మొక్కల పెరుగుదలకు అవసరమైన నత్రజని, సేంద్రియ పదార్థాలు ఉండవు. దీంతో కేవలం ఆ మట్టి నమూనాల్లో మొక్కలు నాటగా వేర్లు కానీ, దుంపలు కానీ ఏర్పడలేదు. అయితే, ఈ మట్టి నమూనాలకు వానపాముల ద్వారా తయారైన సేంద్రియ ఎరువును (వర్మీకంపోస్ట్) కలిపినప్పుడు ఫలితాల్లో అద్భుతమైన మార్పు కనిపించింది. కేవలం 5% సేంద్రియ ఎరువు కలిపినా మొక్కలు వేర్లు తొడగడం, దుంపలు ఏర్పడటం ప్రారంభించాయి. ఇక 30% ఎరువు కలిపిన మట్టిలో పండిన పంట, భూమిపై ఒరెగాన్ బంగాళాదుంపల సాగు ప్రాంతంలోని మట్టిలో పండిన పంటతో సమానమైన దిగుబడిని ఇవ్వడం విశేషం.ప్రధాన పరిశోధకుడు ఐమెరిక్ గోయర్ మాట్లాడుతూ.. "చంద్రుడి మట్టిలో నత్రజని అస్సలు ఉండదు, కాబట్టి దానికి పోషకాలు జోడించకుండా ఏ పంటా పండదు" అని వివరించారు. ఈ ప్రయోగంలో పండిన బంగాళాదుంపలను విశ్లేషించగా, వాటిలో పోషక విలువలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తేలింది. అయితే, కొన్ని నమూనాలలో భార లోహాల శాతం స్వల్పంగా పెరిగినట్లు గుర్తించారు. దీనిపై మరింత లోతైన అధ్యయనం అవసరమని శాస్త్రవేత్తలు తెలిపారు.నాసా చేపట్టిన 'ఆర్టెమిస్' కార్యక్రమం కింద చంద్రుడిపై మానవుల స్థిర నివాసాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యానికి ఈ పరిశోధన ఎంతో కీలకం. భూమి నుంచి ఆహారాన్ని పంపించడం అత్యంత ఖర్చుతో కూడుకున్న పని. దీనికి బదులుగా చంద్రుడిపైనే ఆహారాన్ని పండించుకోగలిగితే అంతరిక్ష యాత్రల భారం గణనీయంగా తగ్గుతుంది.తక్కువ ప్రదేశంలో ఎక్కువ కేలరీలు, పొటాషియం, విటమిన్-సి వంటి పోషకాలను అందించే బంగాళాదుంపలు అంతరిక్ష వ్యవసాయానికి అత్యంత అనువైనవిగా భావిస్తున్నారు. ఈ ప్రయోగాలను ప్రస్తుతం భూమిపై గ్రీన్‌హౌస్‌లో, చిన్న కుండీలలో నిర్వహించారని, భవిష్యత్తులో పెద్ద కంటైనర్లలో ప్రయోగాలు చేసి వాస్తవ పరిస్థితుల్లో సాగు సాధ్యమవుతుందో లేదో నిర్ధారించాల్సి ఉందని పరిశోధకులు పేర్కొన్నారు.

డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి - సామాజిక సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థలు చురుగ్గా పాల్గొనాలని సూచించారు.సామాజిక న్యాయం, సాధికారత శాఖ నిర్వహించిన విభాగాల స్థాయి సదస్సు ముగింపు సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత భారత్ (నషా ముక్త్ భారత్) నిర్మాణం కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అలాగే దివ్యాంగులను ముందుగానే గుర్తించడం, వారిపై సమాజంలో ఉన్న వివక్ష, అపోహలను తొలగించడం కోసం ప్రజల భాగస్వామ్యం (జన్ భాగీదారీ) పెరగాలని అన్నారు. దివ్యాంగులకు అందుబాటు ధరల్లో సహాయక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు స్టార్టప్‌లను ప్రోత్సహించాలని సూచించారు.ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. సామాజిక సంక్షేమ పథకాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, అందుబాటు ధరల్లో సహాయక సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధికి స్టార్టప్‌లను ప్రోత్సహించడం, డ్రగ్స్ రహిత భారత్ కోసం సమాజమంతా కలిసికట్టుగా పనిచేయడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు వెల్లడించారు.డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణం కోసం సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం పెరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చేపట్టే కార్యక్రమాలు సాధారణ, నామమాత్రపు చర్యలకే పరిమితం కాకూడదని అన్నారు. ఈ ప్రయత్నాల్లో సామాజిక సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థలు, విద్యాసంస్థలు చురుగ్గా పాల్గొనాలని సూచించారు.

తీరం దాటిన 'అక్వాన్' తుపాను

మొదటిపేజీ తరువాయి - తీర ప్రాంతంలో గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచాయని, అప్పుడప్పుడు వీటి తీవ్రత గరిష్ఠంగా 90 కిలోమీటర్ల వరకు నమోదైందని అధికారులు తెలిపారు.తీరం దాటిన అనంతరం తుపాను ఉత్తర-ఈశాన్య దిశగా ఒడిశా మీదుగా కదులుతోంది. ఇది రాగల మూడు గంటల్లో తీవ్ర వాయుగుండంగా, ఆ తర్వాతి ఆరు గంటల్లో సాధారణ వాయుగుండంగా మరింత బలహీనపడుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది.తుపాను ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు దక్షిణ ఒడిశాలో విస్తారంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో అత్యధికంగా 168.75 మి.మీ, అరకబ్రద్రలో 162.50 మి.మీ, కంచిలిలో 148.50 మి.మీ వర్షపాతం నమోదైంది.తుపాను దృష్ట్యా ఈస్ట్ కోస్ట్ రైల్వే ముందుజాగ్రత్తగా పలు రైళ్లను రద్దు చేసింది. ఒడిశా ప్రభుత్వం లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. తుపాను బలహీనపడుతున్నప్పటికీ, ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం తదితర ప్రాంతాల ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

ఏపీలో చిన్న అణు రియాక్టర్లతో విద్యుత్

మొదటిపేజీ తరువాయి - పరిశీలించేందుకు ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ప్రభుత్వ ఉత్తర్వులను (జీవో) జారీ చేశారు.కాలం చెల్లి పదవీ విరమణకు చేరువైన థర్మల్ విద్యుత్ కేంద్రాల స్థానాల్లో లేదా రాష్ట్రంలోని ఇతర అనువైన ప్రాంతాల్లో ఈ సాంకేతికత స్థిరపడిన తర్వాత ఎస్ఎమ్ఆర్ ఆధారిత అణు విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని రాష్ట్రం యోచిస్తోంది. ఏపీజెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ చేసిన ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించిన తర్వాత ప్రభుత్వం ఈ మేరకు అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టుల్లో ప్రభుత్వ భాగస్వామ్యంతో పాటు ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేసేందుకు పచ్చజెండా ఊపారు.కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు నిరంతర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఈ సరికొత్త న్యూక్లియర్ టెక్నాలజీ భవిష్యత్తులో అత్యంత కీలక పాత్ర పోషించనుంది. తక్కువ విస్తీర్ణంలో, సురక్షితమైన ఆధునిక ప్రమాణాలతో విద్యుత్ ఉత్పత్తిని అందించే ఈ ఎస్ఎమ్ఆర్ విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా రాష్ట్ర ఇంధన భద్రతను పటిష్ఠం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



విద్యార్థులు ఉద్యోగులుగా కాదు.. పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ విద్యార్థులు సంస్థల్లో పనిచేయడం కాదని.. సంస్థలనే స్థాపించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్ లాంటి అంతర్జాతీయ విద్యా సంస్థలు తెలంగాణలో తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేయబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

రాజకీయ కక్షల కోసం మహిళను అవమానిస్తారా

మొదటిపేజీ తరువాయి - గౌడ్ తీవ్రంగా ఖండించారు.ఆ వ్యాఖ్యలు అనైతికమని పేర్కొన్న ఆయన, ఒవైసీ తక్షణమే తన మాటలను వెనక్కి తీసుకుని కోట నీలిమకు క్షమాపణ చెప్పాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఉత్తరప్రదేశ్‌లో ఒవైసీ సాగిస్తున్న రాజకీయ కార్యకలాపాలపై కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ పవన్ ఖేరా ఇటీవల విమర్శలు చేశారు. దీనికి ప్రతిస్పందనగా ఒవైసీ.. పవన్ ఖేరాను రాజకీయంగా ఎదుర్కోవాల్సింది పోయి, ఆయన భార్య డాక్టర్ కోట నీలిమను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారని మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. రాజకీయ చర్చలు ఎంత దిగజారిపోయాయో ఈ ఘటన నిరూపిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.డాక్టర్ కోట నీలిమ ప్రజాజీవితంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు, స్థానం ఉన్న రాజకీయ నాయకురాలు" అని టీపీసీసీ అధ్యక్షుడు స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలకే పరిమితం కావాలి: "పవన్ ఖేరాను విమర్శించే పూర్తి హక్కు ఒవైసీకి ఉంది. ఆయన కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించవచ్చు, మా రాజకీయాలతో విభేదించవచ్చు. కానీ రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి ఒక మహిళ ఆత్మగౌరవాన్ని కించపరచడం ఏమాత్రం ఆమోద యోగ్యం కాదు" అని ఆయన పేర్కొన్నారు.ప్రజాజీవితంలో ఉన్న మహిళలకు ఇవ్వాల్సిన గౌరవాన్ని నిలబెడుతూ ఒవైసీ వెంటనే క్షమాపణ చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మరోవైపు, ఒవైసీ వ్యాఖ్యలను నిరసిస్తూ సనత్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు.

కాకినాడ జిల్లాలో దారుణం

ర్యాష్ డ్రైవింగ్‌ను ప్రశ్నించినందుకు కత్తులతో దాడి

అతివేగంగా బైక్ నడిపి వాహనాన్ని ఢీకొట్టడమే కాకుండా మందలించినందుకు కక్ష పెంచుకుని దాడిచేసిన ఘటన కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలో జరిగింది

ర్యాష్ డ్రైవింగ్‌ను ప్రశ్నించినందుకు కత్తులతో దాడి



అతివేగంగా బైక్ నడిపి వాహనాన్ని ఢీకొట్టడమే కాకుండా మందలించినందుకు కక్ష పెంచుకుని దాడిచేసిన ఘటన కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలో జరిగింది. కిర్లంపూడి మండలం పాలెం గ్రామానికి చెందిన కరణం గంగాధర్ గురువారం రాత్రి పాలెం సెంటర్‌లో స్నేహితులతో మాట్లాడుతున్నారు. అదే సమయంలో గోనెడ గ్రామానికి చెందిన కొప్పిశెట్టి తిరుపతయ్య, అతని అన్న కొడుకు బైక్‌పై అతివేగంగా వచ్చి గంగాధర్ వాహనాన్ని ఢీకొట్టారు. దీంతో గ్రామంలో ఇలా ర్యాష్ డ్రైవింగ్ చేయడమేంటని గంగాధర్‌తో పాటు అక్కడున్న మరికొందరు వారిని ప్రశ్నించారు. దీంతో ఆగ్రహానికి గురైన తిరుపతయ్య, అతని అన్న కొడుకు గంగాధర్‌ను అంతుచూస్తామంటూ బెదిరించి అక్కడి నుంచి వెళ్లిపోయారు.అనంతరం మరో వ్యక్తిని వెంటబెట్టుకుని రాత్రి సమయంలో గంగాధర్ ఇంటికి చేరుకుని కత్తులతో దాడికి పాల్పడ్డారు. అన్నపై దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన తమ్ముడు గణేష్‌పైనా కత్తితో దాడి చేశారు. ఈ ఘటనలో గంగాధర్ మెడ, గడ్డం, చేతులకు గాయాలవగా గణేష్ ఎడమ భుజానికి గాయమైంది. స్థానికులు, కుటుంబ సభ్యులు క్షతగాత్రులను వెంటనే పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితులను పట్టుకున్న గ్రామస్థులు ఉదయం దేహశుద్ధి చేశారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు జాతీయ రహదారిపై నేడు(శుక్రవారం) రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జువ్వలదిన్నె నుంచి నెల్లూరుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ముగ్గురు యువకులు సూచిక బోర్డును ఢీకొన్నారు. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. మృతులను విడవలూరు మండలానికి చెందిన మేకల వంశీ, కొండూరు సుబ్రమణ్యంగా పోలీసులు గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసిన ఎస్సై ముత్యాలరావు దర్యాప్తు చేపట్టారు.పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం దిగ్గమర్రు బైపాస్‌లో రెండు కార్లు ఢీకొన్నాయి. ఘటనలో నలుగురు యువకులు, ఓ యువతికి గాయాలయ్యాయి. కోనసీమ జిల్లా అయోధ్య లంక నుంచి పేరూరు లైటింగ్ పనుల నిమిత్తం వెళ్తున్న నలుగురు యువకులు ఎదురుగా వస్తున్న కారును వేగంగా వెళ్లి ఢీకొట్టారు. మరొక కారులో ఉన్న ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోవడం వల్ల యువతికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అమలాపురం తరలిస్తున్నట్లుగా వైద్యులు తెలిపారు.

నా ఎత్తు, కేటీఆర్ గడ్డం గురించేనా నీ పంచాయితీ

మొదటిపేజీ తరువాయి - సీఎం తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. అసలు సభకు వచ్చిన పథకం గురించి మాట్లాడకుండా తన ఎత్తు, కేటీఆర్ గడ్డం వంటి వ్యక్తిగత విషయాలపై విమర్శలు చేయడానికే రేవంత్ వచ్చారా? అని ప్రశ్నించారు. సొంత జిల్లాలో జనం రాకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి జనాన్ని తరలించిన విషయాన్ని అక్కడి పోలీస్ కమిషనరే స్వయంగా చెప్పారని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర కరవు పరిస్థితుల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే సభలో బూతులు, అబద్ధాలు వల్లెవేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నీటిని ఎత్తిపోసేందుకు పంపులు, మోటార్లు లేవంటూ సీఎం చెప్పడం పచ్చి మోసమని హరీశ్ ఆరోపించారు. అలాంటప్పుడు దేవాదుల దగ్గర మోటార్లను పూర్తిస్థాయిలో ఎందుకు నడపడం లేదని, శ్రీశైలం నుంచి కేటాయించిన నీటిని ఎందుకు తోడలేకపోతున్నారని నిలదీశారు.కృష్ణా నదిలో రాష్ట్రానికి రావాల్సిన 299 టీఎంసీలను సైతం ఉపయోగించుకోలేని అసమర్థ స్థితిలో ఈ పాలన ఉందని విమర్శించారు. ట్రిబ్యునల్ ముందు సమర్థంగా వాదనలు వినిపించడంలో సర్కారు ఘోరంగా విఫలమైందన్నారు. అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని,

చౌటుప్పల్‌లో ప్రతి కుటుంబానికి
రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా

పథకాన్ని ప్రారంభించిన చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్,నవంబర్ 20 (తొలివార్త): రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు శివాజీ నగర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు కౌన్సిలర్లు,వార్డు ఇన్‌చార్జీలు, మున్సిపల్ అధికారుల సమన్వయంతో రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తామని తెలిపారు.ప్రతి కౌన్సిలర్ తమ వార్డులోని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి బీమా నమోదు చేయించే లక్ష్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం గర్వకారణమని,ఆత్మసంతృప్తినిచ్చే విషయమని పేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని,ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నమోదు కోసం రేషన్ కార్డు,అందులోని కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులతో సంబంధిత వార్డు ఇన్‌చార్జిని సంప్రదించాలని,దరఖాస్తు నమోదు అనంతరం ఇచ్చే ఐడీ నంబర్‌ను భద్రపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,కౌన్సిలర్లు హన్ను మహమ్మద్,కో-ఆప్షన్ సభ్యులు బాబా షరీఫ్, షేక్ నవీబీ జానీ బాబా, నాయకులు దేవ రమ్య రాజు,సుర్కంటి బాలకృష్ణారెడ్డి,మేనేజర్ శ్రీధర్ రెడ్డి,ఆర్.ఓ. అంజయ్య,శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, వార్డు అధికారి రామ్ నారాయణమూర్తి, జవాన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు. శివాజీ నగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో హాజరై పథకంలో నమోదు చేసుకున్నారు.

శంకరమ్మకు గవర్నర్ కోటాలో
ఎమ్మెల్సీ ఇచ్చి,మంత్రి పదవి ఇవ్వాలి..!

బిఆర్ఎస్ యువజన నాయకుడు ఉప్ప కృష్ణ డిమాండ్



చౌటుప్పల్,నవంబర్ 20(తొలివార్త): మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకుడు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ ఎందుకు ఇవ్వలేదు,మంత్రిని ఎందుకు చేయలేదు అని పదేపదే ప్రశ్నించే బదులు,కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ ఇచ్చి,క్యాబినెట్‌లో మంత్రిగా చేర్చుకుని ఆ కుటుంబాన్ని గౌరవించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ తల్లిగా భావిస్తున్న సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 సందర్భంగా అమరవీరుని తల్లికి కూడా ఎమ్మెల్సీగా, మంత్రిగా గౌరవించాలని కోరారు. మీ తల్లి సోనియా గాంధీ జన్మదినం నాడే తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు ఎమ్మెల్సీ చేసి మంత్రిని చేయాలని డిమాండ్ చేశారు.అలాగే డిసెంబర్ 9 రోజున తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న ఇంటి స్థలాలకు సంబంధించిన పత్రాలను అందజేయాలని, పింఛన్ మరియు ఆర్థిక సాయం,ఉపాధి విషయాలపై స్పష్టమైన ప్రకటన చేసి ఆ రోజు ఉద్యమకారులందరికీ అందివ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత
బీమా పథకం అమలు పై స్థానిక ప్రజలకు వివరించిన

సర్పంచ్ ఏనిక ఉషారాణి



అశ్వాపురం నవంబర్ 20 (తొలి వార్త) చింతిర్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పాలసీ సర్పంచ్ ఏనిక ఉషారాణి ఆధ్వర్యంలో, తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరియు తెల్ల రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ కుటుంబ 5 లక్షలు జీవిత బీమా పథకాన్ని గ్రామంలో ప్రజలకు కరపత్రాలను అందించి సర్పంచ్ ఏనిక ఉషారాణి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని అమలుపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎక్కటి పున్నారెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ శైలజ మరియు వార్డ్ మెంబర్స్ ఏర్పడి వీరయ్య కాక రమేష్ బైర్లు సత్యవాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి
బ్రహ్మోత్సవాల్లో వైభవంగా ధ్వజారోహణం


శేషవాహనంపై స్వామివారి సేవలు.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు





వలిగొండ, నవంబర్ 20 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు రెండో రోజు శుక్రవారం భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 6.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత యాగశాల ద్వారతోరణార్చన, గరుడధ్వజ ప్రతిష్ఠ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి శేషవాహన సేవ నిర్వహించి, అత్యంత వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని చేపట్టారు. తదుపరి బలిప్రదానం, శాత్తుమోర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారికి మధ్యాహ్న నివేదన సమర్పించి, భక్తులకు తీర్థప్రసాద వితరణతో పాటు తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు తుమ్మల శ్రీనివాస్, ధర్మకర్తలు తుమ్మల కరుణాకర్ రెడ్డి, దామెర అనంతాచారి, కంబాలపల్లి అండాలు, ఆవుల చంద్రకళ, మీసాల ముత్యాలు, కేశిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్. నర్సింహ్మ, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టినట్లు కార్యనిర్వహణాధికారి తెలిపారు.

పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు
తాటిపల్లి సుధీర్ కి యంగ్ లీడర్షిప్ అవార్డు.



కొనిజర్ల నవంబర్ 20 తొలి వార్త. రైట్ ఛాయిస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సమ్మేళన కార్యక్రమంలో కొనిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ కి యంగ్ లీడర్షిప్ అవార్డు రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మండెం కిరణ్ మరియు ప్రముఖ రాజకీయ విశ్లేషకులు రజనీకాంత్ చేతుల మీద అందుకోవటం జరిగింది. ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో తాటిపల్లి సుధీర్ చేస్తున్న విభేద స్వచ్ఛంద కార్యక్రమాలకు గాను ఈ అవార్డు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వండర్ కిరణ్ రజినీకాంత్ మోహన్ గౌతమి రాకేష్ విజయ్ మరియు యువతి యువకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి, ప్రజలకు వివరిస్తున్న

డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల





పాల్వంచ నవంబర్ 20 (తొలి వార్త) తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం అని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకం ప్రక్రియను కొత్వాల పరిశీలించారు. పాల్వంచ మండలం పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన చంద్రాలగూడెం, బంజర, మల్లారం, లక్ష్మీదేవిపల్లి, ఉలవనూరు, మందరికలపాడు, సత్యనారాయణపురం, పంచాయతీల్లో కుటుంబ యజమానుల నుండి దరఖాస్తు స్వీకరించే ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను అమలు జరిపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, సబ్సిడీ ధరలకు గ్యాస్ పంపిణీ, రైతుల కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్‌లి ఇవ్వడం,జరుగుతున్నదన్నారు. గత ప్రభుత్వం పాలనలో ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో 4 లక్షల తెల్ల రేషన్ కార్డులు, చేయూత పథకం కింద వితంతు, ఒంటరి మహిళలకు నెలకు 2000 రూపాయలు చొప్పున, వికలాంగులకు 4000 రూపాయలు పించనులి ఇస్తున్న ఘనత కాంగ్రెస్ దే అని కొత్వాల అన్నారు.శుక్రవారం నుండి ప్రారంభమైన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద 5 లక్షల రూ॥లు బీమాను అందిస్తున్నదని, ఇది ప్రతి ఒక్క కుటుంబానికి భరోసాను, భవిష్యత్తు పట్ల ధీమాను కలగజేస్తుందన్నారు. ఈ పథకం రాజకీయాలకు అతీతంగా కులమత వర్గాల వివక్షాలకు తావు లేకుండా తెలంగాణలోని ప్రతి ఒక్క కుటుంబానికి జీవిత బీమా పథకం వర్తిస్తుందని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దారా ప్రసాద్, ఎంపీడీవో టి.రాజారావు, ఎంపీఓ షేక్ షబ్నా, రూరల్ ఆర్. ఐ నలినీకాంత్, సర్పంచులు వాసం రుద్ర, కె.సుధాకర్, మొక్కటి ధనలక్ష్మి, కొర్సా విజయ, వజ్జ లలిత, బానోత్ లక్ష్మీజ సంధ్య, వట్టం బాబురావు, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న గౌడ్, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, వాసం మంగయ్య, బాలినేని నాగేశ్వరరావు, వజ్జ నరేష్,బరపటి ఆనంద్, ముగితే ముసలయ్య, బండారి వేణు పంచాయతీల కార్యదర్శిలు ఎల్లంకి చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి రైతు సంక్షేమం కోసం నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలి

నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన

ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు





భద్రాద్రి జిల్లా నవంబర్ 20(తొలి వార్త) బూర్గంపాడు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించిన మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పినపాక నియోజకవర్గం నియోజకవర్గం, ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,లకు డైరెక్టర్లకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని నూతన పాలకవర్గం, బాధ్యతాయుతంగా, పనిచేయాలని, ఆకాంక్షించారు. నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు: చైర్మన్: తోలెం కళ్యాణి, వైస్ చైర్మన్: కాకా రాములు డైరెక్టర్లు:లోడిగ,సత్యనారాయణ పాల్వంచ శ్రీను,ఏనిక మంగమ్మ,సోడే వెంకటేశ్వర్లు ధరావత్ లలిత, యడుల్ల ఏసు పునెం శ్యామ్ కుమారి,గొగ్గెల రవి,భూక్య సేవాలాల్ ,మడకం నాగమణి,ట్రేడర్ ప్రతినిధులు: తాటి మౌనిక,తెల్లం వీరభద్రం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించేలా కృషి చేయడంతో పాటు మార్కెట్ యార్డులో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ కార్యకలాపాలను పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు.చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు సమన్వయంతో పనిచేస్తూ బూర్గంపాడు మార్కెట్ యార్డును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ బూర్గంపాడు ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా మార్కెటింగ్ అధికారి, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు జిల్లా, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్య నాయకులు గాదె కేశవరెడ్డి వరలక్ష్మి కన్వెన్షన్ అధినేత వేములపల్లి రమేష్, బట్టా గాంధీ, సుధాకర్ రెడ్డి, ఆవుల రవి తూము వీరరాఘవులు, బట్ట సత్యనారాయణ, మరియు ఏదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

రూ.5 లక్షల జీవిత బీమా రక్షణతో పేద కుటుంబాలకు

అండ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

మహిళా సమాఖ్య నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





భువనగిరి, నవంబర్ 20 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన వ్యక్తులకు జీవిత బీమా సౌకర్యం కల్పించడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని తెలిపారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ వారి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

మహిళా సమాఖ్య భవనం ప్రారంభం

అనంతరం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు ఈ భవనం దోహదపడుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంపల్లి కృష్ణ, ఆర్డీఓ కృష్ణారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పక్కిర్ కొండల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి
అభివృద్ధి పనులను పరిశీలించిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు





భద్రాద్రి జిల్లా నవంబర్ 20(తొలి వార్త) భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ దగ్గరుండి పరిశీలించారు.ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్
కాకరాములు దంపతులను ఘనంగా సన్మానించిన

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



భద్రాద్రి జిల్లా నవంబర్ 20(తొలి వార్త) అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు,ఆధ్వర్యంలో బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా, కాక రాములు ప్రమాణ,స్వీకారం,చేసిన,అనంతరం,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాక రాములు దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించి పూల బొకేలు చేతికి అందించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి భిక్షమయ్య, జిల్లా నాయకులు గాదెకేశవరెడ్డి, వరలక్ష్మి కన్వెన్షన్ అధినేత వేములపల్లి రమేష్, మాజీ, ఎంపీపీ ఉస అనిల్ కుమార్, ఏఎంసి డైరెక్టర్ తెల్లం వీరభద్రం,మండల నాయకులు ఆవుల రవి తూము పెద్ద వీరరాఘవులు, బచ్చు వెంకటరమణ, సామకూరి వెంకన్న లంక మల్ల కొండలరావు, వెంకట్ రెడ్డి, పద్దం నరసింహారావు, మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ, చెంచాల రాము బారాసు సంపత్, తాటి రామారావు, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత
బీమా పథకం అమలుపై నమోదు శిబిరాలను పరిశీలించిన

ఎంపీడీవో ముత్యాలరావు



భద్రాద్రి జిల్లా నవంబర్ 20(తొలి వార్త) అశ్వాపురం మండల వ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం 5 లక్షలు అమలు ప్రక్రియను అధికారులు ,క్షేత్రస్థాయిలో, పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని అశ్వాపురం, గొండిగూడెం కొత్తూరు, ఏలకలగూడెం, సంద్రలబోడు, చింతిర్యాల, సీతారామపురం గ్రామాల్లో నిర్వహిస్తున్న నమోదు శిబిరాలను ఎంపీడీవో ముత్యాలరావు పరిశీలించారు. ఈ సందర్భంగా శిబిరాల్లో జరుగుతున్న నమోదు ప్రక్రియను పరిశీలించి, వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా
పథకం ప్రతి ఒక్క కుటుంబం నమోదు చేసుకోవాలి

మండల ఎంపీడీవో ముత్యాలరావు





భద్రాద్రి జిల్లా నవంబర్ 20(తొలి వార్త) అశ్వాపురం మండలంలో 6 గ్రామ పంచాయతీలలో ఐ కె జె బి పి, ఆన్లైన్ నమోదు కార్యక్రమం జరిగిందని మండల ఎంపీడీవో ముత్యాలరావు విలేకరులకు తెలియజేశారు.20 - 112026,శుక్రవారం నాడు నమోదు రిపోర్ట్ గ్రామ పంచాయతీల వారిగా (5:00 గంటల వరకు)1. సీతారాంపురం - 118,2. సంద్రాలబోడు - 65 3. చింతిర్యాల - 37 4. అశ్వాపురం - 88 5. గొండిగూడెం కొత్తూరు - 306. ఎలకలగూడెం - 64 మొత్తం- 402 , ఆన్లైన్లో నమోదు చేయడం జరిగినదని, ఎంపీడీవో తెలిపారు.ఈ మేరకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కు, గ్రామాలలో ఏ ఒక్క కుటుంబం కూడా మిగిలిపోకుండా అందరూ నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ముత్యాలరావు, మండలంలోని ప్రజలను కోరారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

భూ రీ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ..

మిశ్రమ వ్యవసాయ సాగు చేసిన రైతును అభినందించిన కలెక్టర్..





నూతనకల్, నవంబర్ 20 (తొలి వార్త) ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కలిగించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బీమా పథకంతో ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని,ప్రతి కుటుంబంలోని సభ్యులు ఒక్కరిని ఎంపిక చేసుకొని ఎంపిక చేసుకోబడిన సభ్యుని పేరు మీద భీమ చేసుకోవాలని, తదుపరి నామనీలను ఎన్నిక చేసుకోవడానికి అవకాశం కల్పించబడిందని పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ చేసుకోబడే వ్యక్తి తప్పనిసరిగా 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసును ఆధార్ కార్డ్ ప్రకారం కలిగి ఉండాలని సూచించారు.గ్రామంలో మొత్తం కుటుంబాలు (ఆహార భద్రత కార్డుల ప్రకారం) 366 మందికి ఈ పథకం వర్తిస్తుందని,అందరూ తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి వద్ద ఐదు రోజులలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు.అనంతరం దిర్శనపల్లి గ్రామంలో జరుగుతున్న భూ సర్వే ప్రక్రియను పరిశీలించి సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అదే గ్రామానికి చెందిన రైతు పిల్లలమర్రి మల్లయ్య కు సంబంధించిన జామ, పామాయిల్, మునగ, మిర్చి, కోళ్ల పెంపకం ను పరిశీలించి తాను అవలంబిస్తున్న మిశ్రమ వ్యవసాయ సాగు పద్ధతిని చూసి పంటను పరిశీలించి ఆ రైతును అభినందించారు. రైతులంతా మల్లయ్య రైతును ఆదర్శంగా తీసుకోని మిశ్రమ వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని ఆర్థిక అభివృద్ధిని సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పాండవుల లింగయ్య, మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి,తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత,ఎం పీ ఓ హరి సింగ్, ఏవో సైదా నాయక్, పంచాయతీ కార్యదర్శి వెంకట్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు నుంచి తిరుపతికి నూతన ప్రత్యక్ష రైలు నడపాలి

డిఆర్ఎం, డా. ఆర్. గోపాలకృష్ణన్‌కు వినతిపత్రం అందజేసిన

సామాజిక కార్యకర్త కర్నె రవి



మణుగూరు, నవంబర్ 20 (తొలి వార్త) పారిశ్రామికంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన మణుగూరు ప్రాంతానికి మెరుగైన రైల్వే సౌకర్యాలు కల్పించాలని సామాజిక కార్యకర్త కర్నె రవి రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. హెవీ వాటర్ ప్లాంట్ హెచ్‌బ్యుపియం, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఎస్ సి సి ఎల్, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ బి టి పి ఎస్, వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమలు ఉన్నప్పటికీ, ఈ ప్రాంత ప్రజలకు సరిపడా రైలు సౌకర్యాలు లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన మణుగూరు రైల్వే స్టేషన్ తనిఖీకి విచ్చేసిన దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డిఆర్ఎం, డా. ఆర్. గోపాలకృష్ణన్,కు సామాజిక సేవ కార్యకర్త లాయర్ కర్నె రవి వినతిపత్రం సమర్పించి, ప్రాంత ప్రజల రవాణా సమస్యలను వివరించారు.మూడు ప్రధాన డిమాండ్లు ఇవే: కాకతీయ ఎక్స్‌ప్రెస్ రైలును మణుగూరు వరకు పొడిగించాలి.సింగరేణి ఎక్స్‌ప్రెస్ రైలును మణుగూరు వరకు,పొడిగించాలి.మణుగూరు నుంచి తిరుపతికి నూతన ప్రత్యక్ష రైలును ప్రవేశపెట్టాలి.మణుగూరు ప్రాంతంలో వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండగా, విద్యార్థులు, వ్యాపారులు, సామాన్య ప్రయాణికులు, వైద్య అవసరాల కోసం వెళ్లే రోగులు నిత్యం రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం మణుగూరు నుంచి తిరుపతికి నేరుగా రైలు ఏర్పాటు చేయడం ఎంతో ప్రయోజనకరమని వివరించారు.పారిశ్రామిక ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న మణుగూరు ప్రాంతానికి రైల్వే శాఖ తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, ప్రయాణికుల సంఖ్య, పారిశ్రామిక అవసరాలు, ప్రజల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని ఈ ప్రతిపాదనలను రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకోవాలని డిఆర్ఎం, ను కోరినట్లు కర్నె రవి తెలిపారు. మణుగూరు అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక ప్రాంతమే కాదు.. మెరుగైన రైల్వే సౌకర్యాలు పొందాల్సిన హక్కు ఉన్న ప్రజల ప్రాంతం కూడా. ప్రజల చిరకాల ఆకాంక్షలను రైల్వే ఉన్నతాధికారులు నెరవేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మౌలిక వసతుల ఏర్పాటు...మరింత అభివృద్ధికి తోడ్పాటు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 20,తొలి వార్త ప్రతి నిధి. జగద్గిరిగుట్ట డివిజన్ లో 4.00 కోట్ల రూపాయల నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఈరోజు 126 – జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా దేవమ్మ బస్తి, మైసమ్మ నగర్, వాంబే కాలనీ, భూదేవి హిల్స్, మద్దూర్ నగర్, సీసాల బస్తి, రింగ్ బస్తి, భగత్ సింగ్ మార్గ్ వంటి ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మౌలిక వసతుల అభివృద్ధితోనే ప్రజల జీవన ప్రమాణాలు, మన అభివృద్ధి సాధ్యమని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ ప్రాంతాలలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో జగద్గిరిగుట్ట డివిజన్లోని ప్రతి కాలనీలో పూర్తిస్థాయి మౌలిక వసతులను అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, పార్టీ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆయా కాలనీల వాసులు బసవేశ్వర్, మహేందర్, బ్రహ్మానంద చారి, ముఖేష్, రవి సాగర్, విటల్, త్రివేణి, మల్లాచారి, సురేష్, రాము, ముంతాజ్ అలీ, పాషా బాయ్, రాములు, రషీద్, ఆజమ్, మహమూద్, హాజీ, చంద్రశేఖర్, రాజేష్, విగ్నేష్, గణేష్ గౌడ్, పాపులు గౌడ్, యాదగిరి, మల్లారెడ్డి, శోభ, మంజుల, సీనియర్ నాయకురాలు ఇందిరాగౌడ్, సీనియర్ నాయకులు మెట్ల శీను, శశిధర్, జై హింద్, సాజిత్, ముంతాజ్, నాగరాజు, కయ్యూం, ఎర్ర లక్ష్మయ్య, మహేందర్, మహమ్మద్, సన్నీ, కన్నప్ప, అయోధ్య, అంజయ్య, పరశురాం, శీను తదితరులు పాల్గొన్నారు.

284వ డివిజన్ గణేష్ నగర్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి.




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 20,తొలి వార్త ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 284వ డివిజన్ మాణిక్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పింకేష్ (ఐఏఎస్) తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , డిప్యూటీ కమిషనర్ శంకర్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా భరోసా కల్పించడంతో పాటు, ప్రజలకు ఆర్థిక భద్రత అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించారు. ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, డీసీసీ సెక్రటరీ ఎం.డి. జాకీర్, డివిజన్ అధ్యక్షులు ఇరుగు రాధాకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకోడే శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

షిర్డీ హిల్స్ లో శేఖర్ యాదవ్ బస్తి బాట.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 20,తొలి వార్త ప్రతి నిధి. ఈరోజు షిరిడి హిల్స్ బస్తి వాసులు శేఖర్ యాదవ్ దృష్టికి పలు సమస్యలు అందులో ముఖ్యంగా త్రీఫేస్ కరెంటు మరియు రెండు కరెంటు స్తంభాలు విరిగిపోయినాయి వాటిని మార్పించాలని తీసుకురావడం జరిగింది. శేఖర్ యాదవ్ జిల్లా అధ్యక్షులు ఓబీసీ మోర్చా మేధ్చల్ అర్బన్. బస్తీలో పర్యటించి వాటిని ప్రత్యేకంగా చూసి ఆ యొక్క సమస్యలు పరిష్కరించడానికి కోసం సంబంధిత అధికారులతోటి మాట్లాడి త్వరలోనే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సిద్ధిరాం రెడ్డి , ప్రభాకర్ నరేందర్ సురేందర్ నర్సింగ్ నాయక్ నగేష్ ప్రభుదాస్ రాజు మరియు బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్ప స్థలంలో భూకబ్జాలు.. పట్టించుకోని అధికారులు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 20,తొలి వార్త ప్రతి నిధి. జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట డివిజన్‌లోని రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని సంక్షేమ సంఘం సలహాదారు నరసింహారెడ్డి ఆరోపించారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా, రాజీవ్ గృహకల్ప వాటర్ ట్యాంక్ పక్కన కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రే డబ్బాలు ఏర్పాటు చేసి, వాటి వెనుక పిల్లర్లతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ అక్రమాలను అడ్డుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాజీవ్ గృహకల్ప నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం సుమారు 24 ఎకరాల 78 సెంట్ల స్థలాన్ని కేటాయించి, 104 బ్లాకుల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించిందన్నారు. అయితే 54 బ్లాకులు మాత్రమే నిర్మించి, 1,779 నిరుపేద కుటుంబాలకు ఇళ్లను పంపిణీ చేశారని వివరించారు. మిగిలిన స్థలంలో ప్లేగ్రౌండ్లు, గుడి, మజీదు, చర్చి తదితర సామాజిక అవసరాల కోసం స్థలాలను కేటాయించారని పేర్కొన్నారు. ప్రస్తుతం మిగిలిన ప్రభుత్వ స్థలాలను కొందరు గుడి, బడి పేరుతో ఆక్రమించుకుంటున్నారని సంక్షేమ సంఘం ఆరోపిస్తోంది. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేదని నరసింహారెడ్డి అన్నారు. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంతో పాటు ప్రభుత్వ స్థలాలను కాపాడాలని కోరారు.

మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్‌లకు ఘన సన్మానం

నూతనంగా ఎన్నికైన తోలెం కళ్యాణి, మడకం నాగమణి కి అభినందనలు

కృష్ణ సాగర్ సర్పంచ్ తాటి వాణి మాజీ జెడ్పిటిసి విజయ్ గాంధీ



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 20 (తొలివార్త) బూర్గంపాడు మండల కేంద్రమైన ఈరోజు నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన తోలెం కళ్యాణి కి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన మడకం నాగమణి కి, కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి మరియు ముసలమడుగు సర్పంచ్ పూనెం సురేందర్ గారు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన చైర్మన్, డైరెక్టర్‌లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రైతుల సంక్షేమం, మార్కెట్ కమిటీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల మాజీ జడ్పీటీసీ బట్ట విజయగాంధీ,మండల కమిటీ సభ్యుడు కృష్ణసాగర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన వారికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసిన బూర్గంపాడు మండల మాజీ జడ్పీటీసీ విజయ్ గాంధీ ఆధ్వర్యంలో జరిగింది.

అంజనాపురం లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి శ్రీకారం

జిల్లాలోనే తొలి బీమా నమోదు ప్రారంభించిన

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 20 (తొలివార్త) కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అంజనాపురం గ్రామంలో శ్రీకారం చుట్టారు. ఈరోజు బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన తొలి బీమా నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఆన్‌లైన్ విధానం ద్వారా బీమా నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లాలోనే తొలి బీమా నమోదును అంజనాపురం గ్రామంలో ప్రారంభించడం విశేషంగా నిలిచింది. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడం, కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా భద్రత కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ పథకం ఉపయోగపడుతుందని కార్యక్రమంలో పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

ఆధ్యాత్మికతతోనే మనసుకు ప్రశాంతత..

మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి..



నూతనకల్, నవంబర్ 20 (తొలి వార్త) ఆధ్యాత్మికత తోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో అయ్యప్ప మాల ధారణ స్వాములు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప మందిరమును ప్రారంభించి మాట్లాడారు.శ్రీ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి దీవెనలు ప్రతి ఒక్కరి పైన ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు మాదాసు చిన్న వెంకటయ్య, కాస నరేందర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,నాయకులు కొరివి గంగయ్య,గురు స్వాములు అండెం రవి గౌడ్,చారి, అయ్యప్ప మాల ధారణ స్వాములు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్కకు వినతి

మంత్రి సీతక్క, మహేష్ కుమార్ గౌడ్‌లను సన్మానించిన పేర్మిట్ మార్కజీ కమిటీ సభ్యులు





నిజామాబాద్ జిల్లా: ఆర్మూర్, నవంబర్ (20) ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పీవీఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా--శిశు సంక్షేమ శాఖల మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ని, మహేష్ కుమార్ గౌడ్ ని పేర్మిట్ మార్కజీ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మార్కజీ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ, పేర్మిట్‌లో ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల నిధులు మంజూరు చేయాలని మంత్రి సీతక్క ని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు మార్కజీ కమిటీ తంజీమ్-ఉల్-ముస్లిమీన్ వల్ మసాజిద్ ఆధ్వర్యంలో మంత్రికి వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. మైనార్టీ ప్రజల సామాజిక, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలకు కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిధులు మంజూరు చేయాలని కమిటీ సభ్యులు మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కజీ కమిటీ ఉపాధ్యక్షులు ఆసిఫ్, కార్యదర్శి మున్నీ మీర్ ఇనాయత్ అలీ, మాజీ ఎంపీటీసీ అబ్దుల్ నయీమ్, కార్యవర్గ సభ్యులు హిక్మత్ అలీ, నజీర్, ఇబ్రహీం, ఎజాజ్, మొక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

తెల్లం శరత్ హత్యకు నిరసనగా నవంబర్ 21న భద్రాచలం బంద్‌కు పిలుపు ఇచ్చిన

ఆదివాసి ఐక్య జేఏసీ నాయకులు



భద్రాద్రి జిల్లా నవంబర్ 20(తొలి వార్త) భద్రాచలం పట్టణ కేంద్రంలో శ్రీ సత్య సాయి రెసిడెన్షియల్ లాడ్జిలో ఆదివాసీ యువకుడు తెల్లం శరత్,ను, శ్రీ సత్య సాయి లాడ్జి యజమాన్యం, అతి దారుణంగా,కిరాతకంగా పిడుగుద్దులతో గుద్ది,చంపి వేసిన ఘటన, దారుణ హత్యను నిరసిస్తూ, భద్రాచలం పట్టణ కేంద్రంలో నవంబర్ 21, న ఆదివాసి ఐక్య జేఏసీ, ఆధ్వర్యంలో నాయకులు నిర్వహించిన శాంతియుత నిరసన ర్యాలీ,ప్రకటించిన, భద్రాచలం బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ ఐక్య జేఏసీ,నేతలు ప్రజాప్రతినిధులు, పిలుపునిచ్చారు. ఆదివాసీ బిడ్డకు న్యాయం జరగాలి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్ట వేయాలి. నవంబర్ 21న భద్రాచలం బంద్‌కు వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి బంద్‌ను జయప్రదం చేయాలని ఆదివాసీ ఐక్య జేఏసీ విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ ఐక్యత వర్ధిల్లాలి -- తెల్లం శరత్ కుటుంబానికి న్యాయం జరగాలి! అని ఆదివాసి జేఏసి నాయకులు డిమాండ్ చేశారు.ఈ బందుకు,కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ సిపిఐ సిపిఎం,బిజెపి పార్టీలు వివిధ అనుబంధ సంఘాలు, వివిధ కుల సంఘాలు జేఏసీ నాయకులు మద్దతు ప్రకటించారు.

బాలికల గురుకుల పాఠశాల ఘటనకు బాధ్యులైన వారిని శాశ్వతంగా తొలగించాలి

టీ.వి.ఎన్.ఎస్. వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ మహారాజ్ డిమాండ్



భువనగిరి , నవంబర్ 20 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం మంగమ్మగూడెంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనకు బాధ్యులైన వారిని విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని తెలంగాణ విద్యార్థి నవ నిర్మాణ సమితి (టీ.వి.ఎన్.ఎస్.) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ మహారాజ్ డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి వంట మనిషి వెంకన్నతో పాటు, విద్యార్థినుల వేధింపుల విషయాన్ని పట్టించుకోలేదని ఆరోపణలు ఎదుర్కొంటున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, అటెండర్ పూలమ్మ, పాఠశాలలో కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న సోమయ్య, మధులను శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నరేందర్ మహారాజ్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణిపై గతంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక దృష్టి సారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు

విద్యార్థులు, నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భువనగిరి నవంబర్ 20 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు, బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ ఆహ్వానం మేరకు శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు, యువతలో పఠనాసక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో చదివే అలవాటును పెంపొందించేందుకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తోలెం కళ్యాణి ని ఘనంగా శాలువాలతో సన్మానించిన

కరకగూడెం మండల కాంగ్రెస్ నాయకులు



భద్రాద్రి జిల్లా నవంబర్ 20(తొలి వార్త) బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్,తోలెం కళ్యాణి వైస్ చైర్మన్,కాక రాములు, లను, మరియు డైరెక్టర్లకు ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధుల, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరకగూడెం మండలం నుంచి డైరెక్టర్లుగా నియమితులైన గొగ్గలి రవి , పునెం శ్యాం కుమారి గార్లతో పాటు నూతన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి, మార్కెట్ యార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం

ముఖ్యఅతిథిగా హాజరైన

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 20 (తొలివార్త) బూర్గంపాడు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు పాలకవర్గ కమిటీ నేడు ప్రమాణస్వీకారంచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరైనారు. చైర్మన్'గాతోలెం కళ్యాణి, వైస్ చైర్మన్ గా కాక రాములు ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గానికి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసినారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతుల సంక్షేమం,వ్యవసాయ రంగాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని నూతనంగా కొలువుదీరిన పాలకవర్గం బాధ్యతాయుతంగా పనిచేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు మార్కెట్ యార్డులో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ కార్యకలాపాలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని రైతుల సంక్షేమమే లక్ష్యంగా వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ ముందుకు సాగాలని దిశనిర్దేశం చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం. ఈ కార్యక్రమానికి పాయం కు మాజీ జెడ్పిటిసి విజయ గాంధీ స్వాగతం పలికినారు. విజయ్ గాంధీ తో పాటు బూర్గంపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పల్సం రాజు గౌడ్ నియామకం

గౌడ యువత, కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: పల్సం రాజు గౌడ్



వలిగొండ నవంబర్ 20 (తొలి వార్త) తెలంగాణ గౌడ యువజన సంఘం (టీజీవైఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వలిగొండ గ్రామానికి చెందిన పల్సం రాజు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర కోర్ కమిటీ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో కల్లుగీత వృత్తిదారుల సంక్షేమం, గౌడ జాతి హక్కులు, అస్తిత్వం, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ గౌడ యువజన సంఘాన్ని జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు సంఘం నాయకులు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు బొంగు మనోజ్ గౌడ్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర కోర్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. గౌడ యువతను, కల్లుగీత వృత్తిదారులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో నూతన ప్రధాన కార్యదర్శి కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పల్సం రాజు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షుడు బొంగు మనోజ్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి



నూతనకల్. నవంబర్ 20 తొలి వార్త నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని వారు అన్నారు ఇందిరమ్మ బీమా పథకం 18 నుంచి 59 ఏళ్ల కుటుంబ పెద్దలకు బీమా ఆధార్ ఆధారంగా నమోదును నామినిగా కుటుంబ సభ్యులను ఎంపిక చేసుకునే అవకాశం ఉందని కుటుంబ పెద్ద మరణిస్తే 5 లక్షల బీమా ఆర్థిక సహాయం అందజేసే ఈ పథకం సిద్ధిపేటలో ప్రారంభించడం శుభ పరిణామం అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..



నూతనకల్, నవంబర్ 20 (తొలి వార్త) రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దిర్శనపల్లి, చిల్పకుంట్ల గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు.ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2461, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2441 మద్దతు ధరతో పాటు 7 రకాల సన్నాలకు క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ ను ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పాండవుల లింగయ్య, అంజపల్లి నర్సమ్మ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నాగమణి, రవిశంకర్, వార్డు సభ్యులు బాధావత రవి, గుర్రం దేవేందర్, గంట నరేష్, అయోధ్య, మల్లారెడ్డి, మధుసూదన్,మల్సూర్,నరేష్, రామ్మోటి,బద్రు, బాణాల సుదర్శన్ రెడ్డి పెద్దింటి రంగారెడ్డి,పులుసు సత్యం, పోలేపాక నగేష్,తోట్ల శ్రీను, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డులో ఇందిరమ్మ బీమా ప్రారంభం

ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు





చౌటుప్పల్,నవంబర్20(తొలివార్త): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా పథకాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరియు చౌటుప్పల్ పాలక సంఘం చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ల సహకారంతో చౌటుప్పల్ పురపాలక సంఘం 17వ వార్డులో ఘనంగా ప్రారంభించారు.17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు,కో-ఆప్షన్ మెంబర్ పస్తం గంగారాములు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఇందిరమ్మ బీమా పథకం కోసం ప్రతి ఒక్కరు తమ రేషన్ కార్డుతో పాటు రేషన్ కార్డులో ఉన్న సభ్యుల ఆధార్ కార్డు తీసుకువచ్చి ఇందిరమ్మ బీమా సెంటర్ దగ్గర కంప్యూటర్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ బీమా వలన కుటుంబ యజమానికి దురదృష్టవశాత్తు ఎలాంటి ఆటంకం జరిగినా ఆ కుటుంబం వీధిన పడకుండా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఆ కుటుంబం ఇతరులపై ఆధారపడకుండా తమ జీవనాన్ని గడపటానికి,తమ పిల్లలను చదివించడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్తయ్య గౌడ్,ఐఎన్టీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఎండీ తాజుద్దీన్,ఉపాధ్యక్షులు ఎర్రబోతు దయాకర్ రెడ్డి,కోట్ల సాయికిరణ్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముత్యాల మహాలక్ష్మి,ప్రధాన కార్యదర్శి కోట్ల పారిజాత,గంటల శంకర్ రెడ్డి,బిల్ కలెక్టర్ ఎండీ హమీద్ పాషా,ఆర్పి అంతటి అలివేలు మరియు 17వ వార్డు పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమం లో జరిగిన పరిణామాల పై డి.జి.పి. సి.వి. ఆనంద్ కి పిర్యాదు చేసిన ఎం.ఎల్.ఎ. సుదీర్ రెడ్డి



హైదరాబాద్ 20 నవంబర్ (తొలివార్త) గతంలో ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో పలు ప్రభుత్వ కార్యక్రమంలో జరిగిన పలు పరిణామాల మీద తెలంగాణ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ) సి.వి.ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో అధికారిక ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే పాల్గొనకుండా ప్రోటోకాల్ ఉల్లంఘన,దుష్ప్రవర్తన మరియు అడ్డుకుంటున్న పోలీసు అధికారులపై తగిన చర్య తీసుకోవాలని అభ్యర్థన చేశారు.ఎల్.బి.నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే అధికారిక ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంగా పోలీసు అధికారులు పదేపదే ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడం మరియు అనుచితంగా ప్రవర్తించడం వంటి కొన్ని సంఘటనలను వారి దృష్టికి తీసుకొచ్చారు.గత మూడు సంవత్సరాలుగా ఇటువంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయి.దుష్ప్రవర్తన మరియు పక్షపాత వైఖరి యొక్క నిరంతర ధోరణిని స్పష్టం చేసే కొన్ని నిర్దిష్ట ఉదాహరణలు క్రింద ఇవ్వబడ్డాయి.

1. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సంఘటన (19-09-2026):

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జీ.ఓ.118 కింద ఇంటి స్థలం పట్టాల పంపిణీ జరుగుతున్నప్పుడు,ఎలాంటి అధికారిక హోదా లేని పలువురు వ్యక్తులను వేదికపై ముందు వరుస కుర్చీలలో కూర్చోవడానికి అనుమతించారు.నేను స్థానిక ఎమ్మెల్యేగా అక్కడ ఉన్నప్పటికీ,పోలీసు సిబ్బంది సరైన నియమావళిని పాటించడంలో విఫలమయ్యారు.నేను సభను ఉద్దేశించి ప్రసంగిస్తుండగా,ఎలాంటి అధికారిక హోదా లేని ఒక వ్యక్తి నా చేతిలోంచి బలవంతంగా మైక్రోఫోన్‌ను లాక్కున్నాడు.దిగ్భ్రాంతికరంగా,పోలీసు సిబ్బంది నిశ్శబ్ద ప్రేక్షకులుగా ఉండిపోయారు తప్ప జోక్యం చేసుకోవడంలో గానీ ఎలాంటి చర్య తీసుకోవడంలో గానీ విఫలమయ్యారు.ఇలాంటి సంఘటనలు లబ్ధిదారులకు ఇబ్బందులు కలిగిస్తూ ప్రజా కార్యక్రమాల సజావుగా నిర్వహణకు ఆటంకం కలిగించారు.

2. చంపాపేట్ మోడల్ మార్కెట్‌లో జరిగిన సంఘటన:

18-11-2026న,చంపాపేట్ మోడల్ మార్కెట్‌లో జరిగిన చేయూత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఇలాంటి ఘటనే జరిగింది.జీహెచ్ఎంసీ అధికారులు మాకు అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు జరగాల్సి ఉంది. ఆ తర్వాత,కార్యక్రమాన్ని సాయంత్రం 4:30 గంటలకు వాయిదా వేసినట్లు మాకు తెలియజేశారు.అందుకని లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆ ప్రాంగణం పూర్తిగా పింఛను లబ్ధిదారులకే కేటాయించబడేలా చూడాలనే ఉద్దేశ్యంతో నేను చాలా ముందుగానే సభాస్థలికి చేరుకున్నాను. ఈ లక్ష్యంతో లబ్ధిదారులు సభాస్థలిలోకి సక్రమంగా ప్రవేశించడానికి వీలుగా నేను దాదాపు రెండు గంటల పాటు నిల్చున్నాను.అయితే సాయంత్రం 4:30 గంటలకు జరగాల్సి ఉన్నప్పటికీ కార్యక్రమం సుమారు సాయంత్రం 6:15 గంటల వరకు ప్రారంభం కాలేదు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు వీలు కల్పించడం కోసమే కార్యక్రమాన్ని ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేసినట్లు అనిపించింది.ఆ తర్వాత వారిని పోలీసుల రక్షణతో సభాస్థలిలోకి పై అంతస్తులోకి తీసుకువెళ్లారు. ఈ పరిస్థితి ఎదురైనప్పటికీ, మేము మా సహనాన్ని,సంయమనాన్ని పాటించాము.తర్వాత జీహెచ్ఎంసీ అధికారుల ఆహ్వానం మేరకు నేను పై అంతస్తుకు వెళ్లాను.అప్పటికే హాలు మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో నిండిపోయింది వేదిక కూడా కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలతో పూర్తిగా నిండిపోయింది.అయినప్పటికీ అధికారిక కార్యక్రమం ఎటువంటి ఆటంకం లేకుండా సాగేలా చూడాలనే ఉద్దేశ్యంతో నేను వేదికపైకి వెళ్లాను.అధికారులు నాకు మైక్రోఫోన్ ద్వారా మాట్లాడే అవకాశం కల్పించినప్పుడు ఒక అధికారిక ప్రభుత్వ కార్యక్రమంలో తప్పనిసరిగా పాటించాల్సిన నియమావళి గురించి నేను సంబంధిత జోనల్ కమిషనర్‌ను ప్రశ్నించాను.సరిగ్గా అదే క్షణంలో అప్పటికే అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నాతో దూకుడుగా,అగౌరవంగా మాట్లాడటం ప్రారంభించి,నా వైపు దూసుకురావడానికి ప్రయత్నించారు.దీంతో అక్కడ ఉద్రిక్తమైన,ఘర్షణపూరిత వాతావరణం నెలకొంది.కాంగ్రెస్ నాయకుల అదుపులేని ప్రవర్తనను నియంత్రించి,నిర్దేశించిన నియమావళిని పాటించేలా చూడటానికి బదులుగా,పోలీసు అధికారులు నాకు,మా పార్టీ కార్యకర్తలకు వ్యతిరేకంగా వ్యవహరించారు.వారు దూకుడుగా,పెత్తందారీగా ప్రవర్తించి,మమ్మల్ని వేదిక దిగి ప్రాంగణం విడిచి వెళ్ళమని ఆదేశించారు.అంతేకాకుండా మాపై అనుచితమైన,అవమానకరమైన వ్యాఖ్యలు కూడా చేశారు.పోలీసు సిబ్బంది యొక్క ఇటువంటి ప్రవర్తన తీవ్ర ఆవేదన కలిగించింది మరియు పూర్తిగా ఆమోదయోగ్యం కాదు.అధికారిక ప్రభుత్వ కార్యక్రమాలకు నిర్దేశించిన నియమావళి ప్రకారం,రాజ్యాంగబద్ధంగా అర్హత కలిగిన ప్రజాప్రతినిధులు మరియు సక్రమంగా అధికారం పొందిన అధికారులు మాత్రమే తమ అధికారిక హోదాలో అటువంటి కార్యక్రమాలలో పాల్గొనడానికి అర్హులని నొక్కి చెప్పడం ముఖ్యం.అయితే పోలీసు సిబ్బంది అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్ద సంఖ్యలో నాయకులను,కార్యకర్తలను చాలా ముందుగానే హాలులోకి ప్రవేశించడానికి అనుమతించి,వేదికను,ప్రాంగణాన్ని పూర్తిగా వారే ఆక్రమించుకునేలా చేశారు.నియమ నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడం గురించి,అధికార పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పక్షపాతంగా వ్యవహరించడం గురించి మేము సంబంధిత అధికారులను ప్రశ్నించినప్పుడు పోలీసు సిబ్బంది మమ్మల్ని వేదిక నుండి ప్రాంగణం నుండి బలవంతంగా బయటకు పంపడానికి బెదిరింపులకు,దురుసు ప్రవర్తనకు,బలవంతపు ప్రయత్నాలకు పాల్పడ్డారు.ఇలాంటి చర్యలు అధికారిక ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన స్థాపిత నియమావళికి విరుద్ధంగా ఉండటమే కాకుండా పోలీసు అధికారాన్ని ఏకపక్షంగా చట్టవిరుద్ధంగా ఉపయోగించడమే అవుతుంది.శాంతిభద్రతలను కాపాడటం,ప్రజలను రక్షించడం వంటి బాధ్యతలు నిర్వర్తించాల్సిన పోలీసు సిబ్బందే ఇలా చేయడం మరింత ఆందోళన కలిగిస్తుంది. నేను ప్రత్యేకంగా ఈ క్రింది వారి ప్రవర్తనను మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. దానిలో భాగంగా 1. శ్రీ సైదులు, చైతన్యపురి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్. 2. శ్రీ శ్రీశైలం, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్. 3. శ్రీ రవీందర్ రెడ్డి, ఎల్.బి. నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్. 4. శ్రీ వెంకటేశ్వర్లు -- చైతన్యపురి డి.ఐ. ఈ ఉద్రిక్తతలను సృష్టించి, పెంచడానికి ప్రధానంగా ఈ పోలీసు అధికారులే బాధ్యులు.వారు ఒక నిర్దిష్ట వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తూ అధికార పార్టీ కార్యకర్తలకు అనవసరమైన మద్దతు తెలుపుతూ,మమ్మల్ని బలవంతంగా వెళ్లిపోమని అడుగుతున్నారు.పోలీసుల ఇటువంటి పక్షపాత,పక్షపాతపూరిత ప్రవర్తన అనవసర ఘర్షణలను రెచ్చగొడుతోంది.బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని,అన్ని పక్షాలకు నిష్పక్షపాతంగా,న్యాయంగా వ్యవహరించేలా చూడాలని నేను అధికారులను గట్టిగా కోరుతున్నాను.చట్టాన్ని నిలబెట్టడం,సరైన నియమావళిని పాటించడం,నిష్పక్షపాతంగా వ్యవహరించడం వంటివి చేయాల్సిన పోలీసు అధికారులు,నియోజకవర్గం యొక్క ఎన్నికైన ప్రతినిధిని విస్మరించి,ఏ అధికారిక పదవిలోనూ లేని వ్యక్తులకు అనవసర ప్రాధాన్యతనిస్తూ ప్రవర్తించడం అత్యంత అభ్యంతరకరం. స్థాపించబడిన నియమావళిని ఉల్లంఘించి, అనుచితంగా ప్రవర్తించినట్లు తేలిన అధికారులపై తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి .ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సమయంలో స్థాపించబడిన ప్రభుత్వ నియమావళిని కచ్చితంగా పాటించేలా చూడాలని ఎల్.బి. నగర్ నియోజకవర్గంలోని పోలీసు అధికారులందరికీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి. నియోజకవర్గంలో నిర్వహించే అన్ని అధికారిక ప్రభుత్వ కార్యక్రమాల షెడ్యూళ్ల గురించి స్థానిక ఎన్నికైన ఎమ్మెల్యేకు సక్రమంగా తెలియజేసి వాటిలో పాల్గొనడానికి తగిన నియమావళి మరియు అవకాశం కల్పించేలా చూడాలి.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలి ఎల్.బి.నగర్ శాసనసభ నియోజకవర్గం యొక్క ఎన్నికైన ప్రతినిధిగా, శాసనసభ సభ్యుని పదవికి చట్టబద్ధంగా దక్కాల్సిన గౌరవం మరియు నియమావళికి మించి నేను ఎలాంటి ప్రత్యేక హక్కులను కోరడం లేదు.ప్రజాప్రతినిధులను తగిన గౌరవంతో చూడాలని,అధికారిక అధికారం లేని వ్యక్తులు పోలీసు సిబ్బందిని ప్రభావితం చేయకుండా ప్రభుత్వ కార్యక్రమాలను పారదర్శకంగా,నిష్పాక్షికంగా,గౌరవప్రదంగా నిర్వహించాలని నేను గట్టిగా నమ్ముతున్నాను.అందువల్ల ఈ విషయంలో మీ తక్షణ జోక్యం మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని నేను అభ్యర్థిస్తున్నాను.అనంతరం డిజిపి గారు మాట్లాడుతూ తప్పకుండా చట్టాలను ఉల్లంఘించిన వారిపై తగు కఠిన చర్యలు తీసుకుంటామని సుధీర్ రెడ్డి కి హామీ ఇచ్చారు.భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలు కాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల కోసం మరో పోరాటానికి శ్రీకారం!

ATEWA రాష్ట్ర అధ్యక్షురాలిగా ఆడెపు వరలక్ష్మి..

13 ఏళ్ల పోరాట అనుభవంతో సరికొత్త ప్రస్థానం



హైదరాబాద్ 20 నవంబర్ (తొలివార్త) తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణే లక్ష్యంగా 'అంగన్వాడీ టీచర్స్ అండ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్' **(ATEWA)** నూతన సంఘం ఆవిర్భవించింది. ఈ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలిగా ఆడెపు వరలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి స్వతంత్ర యూనియన్‌గా పనిచేయాలని సంకల్పిస్తూ శుక్రవారం సంఘాన్ని ఘనంగా ప్రారంభించారు. అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల సాధనలో ఇప్పటికే 13 ఏళ్ల సుదీర్ఘ పోరాట అనుభవం కలిగిన ఆడెపు వరలక్ష్మి నాయకత్వంలో ఈ నూతన సంఘం ఏర్పాటు కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో 'మినీ అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పోరాటాల్లో కీలక పాత్ర పోషించారు. ఆ పోరాటాల ఫలితంగా మినీ అంగన్వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేయించడంలో విజయం సాధించారు. ఈ లక్ష్యం నెరవేరిన నేపథ్యంలో రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఇతర ఉద్యోగులందరికీ అండగా నిలవడంతో పాటు వారి సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం మరింత విస్తృత స్థాయిలో పనిచేయాలనే ఉద్దేశంతో **ATEWA**ను ఏర్పాటు చేసినట్లు ఆడెపు వరలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే నూతన కమిటీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. త్వరలోనే నూతన రాష్ట్ర కమిటీతో కలిసి సంబంధిత శాఖ డైరెక్టర్‌ను కలిసి ఉద్యోగుల ప్రధాన డిమాండ్లతో కూడిన తొలి వినతిపత్రాన్ని అందజేస్తామని వెల్లడించారు.

నూతన రాష్ట్ర కమిటీ

ఆడెపు వరలక్ష్మి రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా రేణుక, శోభ, సునీత, లక్ష్మి, కవిత, జ్యోతి, వనమాల, వెంకటరమణ, శోభ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన అంగన్వాడీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ లొ ఘోర రోడ్డు ప్రమాదం ట్యాంకర్ ఢీకొని యువకుడు మృతి

చౌటుప్పల్, నవంబర్ 20(తొలివార్త): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ శివారులోని జాతీయ అర్హదారి-65పై శుక్రవారం తెల్లవారుజామున సుమారు 01:40 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు .ఫిర్యాదుదారురాలు

ప్రేమ,భర్త:

రవి (42), నివాసం హఫీజ్ పేట్, హైదరాబాద్, స్వస్థలం లబాంగ్ కాలనీ,షాహ్‌గంజ్, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.ఆమె భర్త రెండవ భార్య కుమారుడైన రోహిత్ రవి రట్టే(19)తన బంధువు పవన్ రట్టేతో కలిసి ముంబై నుండి విశాఖపట్నానికి ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లను బొలెరో వాహనం ఎంహెచ్ 43సిక్యూ 5489 లో తరలిస్తున్నారు.చౌటుప్పల్ దాటిన తరువాత గంగోత్రి వాటర్ సర్వీసింగ్ సెంటర్ సమీపంలో విజయవాడ వైపు వెళు ్తండగా,వెనుక నుంచి వేగంగా వచ్చిన అశోక్ లేలాండ్ ఆయిల్ ట్యాంకర్ ఏపీ 29టిఎ5451 డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ బొలెరో వాహనాన్ని వెనుక కుడివైపు ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో



బొలెరో నడుపుతున్న రోహిత్ వాహనం నుంచి రోడ్డుపై పడిపోగా,ఆయిల్ ట్యాంకర్ అతని తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.వాహనంలో ఉన్న పవన్ రట్టేకు ఎలాంటి గాయాలు కాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి,మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ కందాడ కృష్ణ (37)షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా నివాసిగా గుర్తించారు. ఫిర్యాదుదారురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో రోబోటిక్ శస్త్రచికిత్సలు రూ.1,011 కోట్లతో భారీ ప్రణాళికలు

రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో రోబోటిక్ శస్త్రచికిత్సలను దశలవారీగా అందుబాటులోకి తేనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో రోబోటిక్ శస్త్రచికిత్సలు ప్రభుత్వ బోధనా ఆసుపత్రులను ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోం. ఇందులో భాగంగా, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అంించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మంగళగిరిలోని ఏపీఐఐసీ ప్రాంగణంలో ఉన్న రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యాలయంలో, మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తెచ్చే ప్రతిపాదనలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.రోబోటిక్ సర్జరీ ప్రవేశపెట్టడం: ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక రోబోటిక్ శస్త్రచికిత్స విధానాలను ప్రవేశపెట్టాలని ఆరోగ్య శాఖ నిర్ణయించింది. మొదటి దశలో భాగంగా, విజయవాడలోని ప్రభుత్వ బోధనా ఆసుపత్రిలో రూ.45 కోట్ల వ్యయంతో రోబోటిక్ సర్జరీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. తదుపరి దశలో, విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ కర్నూలులోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు ఈ సేవలను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.ప్రతిపాదనల్లోని ముఖ్యాంశాలు:ఐవీఎఫ్, బోన్ మారో కేంద్రాలు: గుంటూరు, అనంతపురం, విజయనగరం, కాకినాడ, తిరుపతిలోని బోధనా ఆసుపత్రుల్లో ఐవీఎఫ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.



రాష్ట్రవ్యాప్తంగా ఐవీఎఫ్, బోన్ మారో మార్పిడి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు, సుమారు రూ.1,011 కోట్ల అంచనా వ్యయంతో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అవయవ మార్పిడి కేంద్రాలు: పలాసలో రూ.163.52 కోట్ల వ్యయంతో కిడ్నీ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, మరికొన్ని ప్రభుత్వ బోధనా ఆసుపత్రుల్లో అవయవ మార్పిడి కేంద్రాలను నెలకొల్పేందుకు ప్రతిపాదనలు రూపొందించారు.క్యాన్సర్ చికిత్స కేంద్రాలు: అనంతపురం, మచిలీపట్నం, విజయవాడ, శ్రీకాకుళం, ఒంగోలులో ఐదు సమగ్ర క్యాన్సర్ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. దీని కోసం సుమారు రూ.500 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను పొందేందుకు, కేంద్ర అణుశక్తి శాఖకు ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఆదేశించారు.అరుదైన వ్యాధుల కోసం ప్రత్యేక కేంద్రం: అరుదైన వ్యాధుల చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీని కోసం రూ.17 కోట్లు కేటాయించారు. విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు నగరాల్లోని బోధనా ఆసుపత్రులలో రూ.48 కోట్ల వ్యయంతో 'బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్' కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించారు. వీటితో పాటు, రూ.180 కోట్ల వ్యయంతో 'స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ పబ్లిక్ హెల్త్' ఏర్పాటు రూ.65 కోట్ల వ్యయంతో ఐసియు విభాగాలను బలోపేతం చేసే అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమీక్ష అనంతరం, బోధనా ఆసుపత్రులలో వైద్య విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ అందేలా చూడాలని, అలాగే కొత్తగా మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. రోగుల అవసరాలకు అనుగుణంగా ఐసియు పడకలు, వెంటిలేటర్లను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని, వైద్య విద్యా కోర్సుల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. 'స్టేట్-స్పెసిఫిక్ అసిస్టెన్స్/స్కీమ్' ఫ్రేమ్‌వర్క్ కింద రూ.7,369 కోట్ల ఆర్థిక సహాయాన్ని పొందేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో డిపిహెచ్, వెంకటరమణ, ఏపీఎంఎస్ఐడిసి, సిఇ బలరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జడ్పీ పీఠాలపై కొలిక్కి వచ్చిన కూటమి కసరత్తు నలుగురు మాజీ ఎమ్మెల్యేలకు చోటు

కూటమిలో జిల్లా పరిషత్ పీఠాలపై కసరత్తు కొలిక్కి వచ్చిం. జడ్పీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ స్థానాల పంపకాలపై పార్టీల మధ్య ఏకాభిప్రాయం కురింది జిల్లా పరిషత్ పీఠాలపై కూటమి పార్టీల కసరత్తు అర్ధరాత్రి కొలిక్కి వచ్చిం. జడ్పీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ స్థానాల పంపకాలపై మూడు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కురిం. జిల్లాల వారీగా పదవుల పంపకం పూర్తి చేశాయి. టీడీపీ తమ అభ్యర్థుల పేర్లనూ ఖరారు చేస్తూ మహిళలకు ప్రాధాన్యం కల్పించిం. టీడీపీ, జనసేన, బీజేపీ పీఠాల పంచాయితీకి ఎట్టకేలకు సమన్వయంతో తెరదించారు. మరోవైపు నేడు జడ్పీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎన్నిక జరగనుంది.రాష్ట్రంలో 27 జిల్లా పరిషత్ స్థానాల్లో జడ్పీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ పదవులు కూటమి పార్టీలకే దక్కనున్నాయి. వీటిని ఏ పార్టీకి కేటాయించాలనే అంశంపై కొన్నిరోజులుగా మూడు పార్టీల ముఖ్యనేతలూ మంతనాలు సాగించారు. బుధ, గురువారాల్లోనూ సీఎం చంద్రబాబు సమక్షంలో విస్తృతంగా చర్చలు జరిపారు. పార్టీల వారీగా పోటీ చేసే స్థానాలను కొక్కి తెచ్చారు. టీడీపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. జిల్లాల వారీగా చూస్తే జనసేనకు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అనకాప్ల, కాకినాడ జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవులు కేటాయించారు. తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, బాపట్ల, ప్రకాశం, శ్రీసత్యసాయి జిల్లాల వైస్ ఛైర్మన్ స్థానాలు ఆ పార్టీకి దక్కనున్నాయి. బీజేపీకి కృష్ణా జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవిని కేటాయించారు. ఎన్టీఆర్, తిరుపతి జిల్లాల వైస్ ఛైర్మన్ స్థానాలు ఆ పార్టీకి దక్కనున్నాయి. మిగిలిన స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు బరిలో నిలవనున్నారు. టీడీపీ 22 ఛైర్మన్, 20 వైస్ ఛైర్మన్ స్థానాలకు అభ్యర్థుల జాబితాను ప్రకటించింది.జడ్పీ పీఠాధిపతులు వీరే శ్రీకాకుళం జడ్పీ వైస్ ఛైర్మన్‌గా గుంటు విజయ్‌కుమార్‌కు అవకాశం కల్పించారు. విజయనగరం ఛైర్‌పర్సన్‌గా మజ్జి సిరి సహస్ర, వైస్ ఛైర్‌పర్సన్‌గా పసల నీరజ పేరు ప్రకటించారు. పార్వతీపురం మన్యం వైస్ ఛైర్మన్‌గా వైరిచర్ల పీరేశ్‌చంద్ర దేవ్ బాధ్యతలు చేపట్టనున్నారు. విశాఖ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా అలివేణి, వైస్ ఛైర్మన్‌గా సుకవాసి అజయ్ ఖరారయ్యారు. అనకాప్ల వైస్ ఛైర్ పర్సన్‌గా పెంటకోట స్వాతికి అవకాశం దక్కింది. పోలవరం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా వంతల రాజేశ్వరి, వైస్ ఛైర్‌పర్సన్‌గా తీగల ప్రభ ఎంపికయ్యారు. కాకినాడ వైస్ ఛైర్‌పర్సన్‌గా పిల్లి అనంతలక్ష్మి బాధ్యతలు చేపట్టనున్నారు. తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా కాడ పద్మ, కోనసీమ ఛైర్‌పర్సన్‌గా గొల్లపల్లి అమూల్య ఖరారయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఇందుకూరి రామకృష్ణంరాజు, వైస్ ఛైర్మన్‌గా నిరగాని నాగేశ్వరరావు ఎంపికయ్యారు. ఏలూరు ఛైర్‌పర్సన్‌గా చింతమనేని సాయి నవ్యశ్రీ, వైస్ ఛైర్మన్‌గా బొర్రా చలమయ్య పేర్లు ఖరారయ్యాయి.కృష్ణా జిల్లా పరిషత్ వైస్ ఛైర్‌పర్సన్‌గా దండమూడి పూజితకు అవకాశం దక్కింది. ఎన్టీఆర్ జిల్లా ఛైర్‌పర్సన్‌గా కోట పుల్లమ్మ ఎంపికయ్యారు. గుంటూరు ఛైర్‌పర్సన్‌గా ధార అరుణ, వైస్ ఛైర్మన్‌గా తల్లా అశోక్‌కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. పల్నాడు ఛైర్‌పర్సన్‌గా పుచ్చకాయల రమాదేవి, వైస్ ఛైర్‌పర్సన్‌గా నల్లపాటి కీర్తన ఎంపికయ్యారు. బాపట్ల ఛైర్‌పర్సన్‌గా పుషడపు రోహిణికి అవకాశం క్పంచారు. ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కొక్కిగడ్డ ప్రభాకరరావు ఖరారయ్యారు. మార్కాపురం ఛైర్మన్‌గా కందుల రామిరెడ్డి, వైస్ ఛైర్మన్‌గా జి.వి.శ్రీనివాసవర్మ ఎంపికయ్యారు. నెల్లూరు ఛైర్మన్‌గా పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వైస్ ఛైర్మన్‌గా పొట్టెల్ల ప్రసాద్ బాధ్యతలు చేపట్టనున్నారు.కర్నూలు ఛైర్మన్‌గా చూడి ఉలిగయ్య, వైస్ ఛైర్‌పర్సన్‌గా షేక్ షాదిక పేర్లు ఖరారయ్యాయి. నంద్యాల ఛైర్మన్‌గా షేక్ బ్రుహానుద్దీన్, వైస్ ఛైర్మన్‌గా కె.శ్రీకాంత్‌రెడ్డి ఎంపికయ్యారు. అనంతపురం జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా గంజే నాగరాజు, వైస్ ఛైర్‌పర్సన్‌గా వెన్నపూస లలిత బాధ్యతలు చేపట్టనున్నారు. శ్రీసత్యసాయి జిల్లా ఛైర్మన్‌గా పరిటాల శ్రీరామ్ ఎంపికయ్యారు. కడప ఛైర్మన్‌గా పుత్తా నరసింహారెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్‌గా హబీబున్నీసా చాంద్‌బాయికి అవకాశం దక్కింది. అన్నమయ్య జిల్లా ఛైర్మన్‌గా సుగవాసి ప్రసాద్‌బాబు, వైస్ ఛైర్‌పర్సన్‌గా తలారి శరణ్య ఎంపికయ్యారు. తిరుపతి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా హేమలత ఖరారయ్యారు. చిత్తూరు ఛైర్‌పర్సన్‌గా మాదలం శైలజ, వైస్ ఛైర్మన్‌గా ఎస్.మంజుప్రియ వెంకటేశ్ ఎంపికయ్యారు.నలుగురు మాజీ ఎమ్మెల్యేలకు చోటు : టీడీపీ ప్రకటించిన జాబితాలో నలుగురు మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, పిల్లి అనంత లక్ష్మీ, హేమలత, పోలంరెడ్డి శ్రీనివాస రెడ్డి ఉండగా ఒక మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి ఉన్నారు. రాజకీయ కుటుంబ నేపథ్య వారసులుగా వచ్చిన వారిలో మజ్జి సిరి సహస్ర, వీరేశ్ చంద్రదేవ్, గొల్లపల్లి అమూల్య, చింతమనేని సాయి నవ్యశ్రీ, నల్లపాటి కీర్తన, కందుల రామిరెడ్డి, సుగవాసి ప్రసాద్ బాబు, పరిటాల శ్రీరామ్ ఉన్నారు.



తిరుపతి రీజియన్ పరిశ్రమలు, ఉద్యాన కేంద్రంగా రూ.9 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు

కీలక రంగాల్లో పెట్టుబడులను సాధించడం ద్వారా తిరుపతి ఆర్థిక రీజియన్‌ను ప్రగతిబాట పట్టించాలని ప్రభుత్వం భావిస్తోంది.కీలక రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా తిరుపతి ఆర్థిక రీజియన్‌ను ప్రగతిబాట పట్టించాలని ప్రభుత్వం ఆశిస్తోం. పరిశ్రమలు, పునరుత్పాదక విద్యుత్, ఉద్యాన రంగాలతో పాటు ప్రతిపాదన దశలో ఉన్నవి కలిపి మొత్తం రూ.9 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రావొచ్చని అంచనా వేసిం. ఈ రీజియన్‌ను 2047 నాటికి రూ.0.9 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుం. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్సార్ కడప, శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, నెల్లూరు జిల్లాలతో కూడిన ఈ రీజియన్‌లో ఒక్కో జిల్లా ఒక్కో విశిష్టతను చాటిచెప్పేలా ప్రణాళిక రూపొందించారు .ప్రణాళికాబద్ధమైన నగరాలు: ఎలక్ట్రానిక్స్‌లో శ్రీసిటీ-తడ-సూళ్లూరుపేట, క్రిస్‌సిటీగా కృష్ణపట్నం, స్పేస్ సిటీగా నాయుడుపేట, షిప్‌బిల్డింగ్‌లో దుగరాజపట్నం, ఆటోమొబైల్, ఈవీలో ఓర్వకల్లు, స్టీల్, సిమెంట్‌లో కొప్పర్తి-కడప-జమ్మలమడుగు, ఆటో, ఈవీ బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్‌లో పెనుకొండ-పాలసముద్రం-హిందూపురం, టూరిజంలో రేణిగుంట-శ్రీకాళహస్తి, ఏరో స్పేస్‌లో పుట్టపర్తి, పునరుత్పాదక విద్యుత్, ఫుడ్ ప్రాసెసింగ్‌లో అనంతపురం, ఆటో, ఈవీ, బ్యాటరీలలో చిత్తూరు-కుప్పం కారిడార్, ఫుడ్ ప్రాసెసింగ్‌లో మదనపల్లె, సిమెంట్‌లో నంద్యాల, నాలెడ్జ్ సర్వీసెస్‌లో గ్రేటర్ తిరుపతి, కర్నూలు, బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల విస్తరణలో నెల్లూరు ప్రణాళిక బద్ధమైన నగరాలుగా వృద్ధి చెందుతున్నాయి.ఉద్యానాభివృద్ధి ప్రణాళికలో 80 శాతం: రాష్ట్రంలో 201 క్లస్టర్లలో సమగ్ర ఉద్యానాభివృద్ధి ప్రణాళిక అమలు చేస్తుండగా, వాటిలో 185 రాయలసీమలోనే ఉన్నాయి. ఈ రంగంలో లక్ష కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి అంచనాలు ఉండగా, వాటిలో 80 శాతం



తిరుపతిలోనే ఉన్నాయి. డెయిరీ, మీట్, కోళ్ల పెంపకం, ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ క్లస్టర్లు, టెర్మినల్ మార్కెట్లలో పెట్టుబడి ప్రతిపాదనలు ఉన్నాయి.విమాన తయారీ రంగంలోనూ: శ్రీసత్యసాయి, తిరుపతి, కర్నూలు జిల్లాలు ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ, నిర్వహణ, మరమ్మత్తులకు కేంద్రాలుగా ఉన్నాయి. ఏరోస్పేస్, డిఫెన్స్ పాలసీ కింద ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు రానున్నాయి. దీని ద్వారా లక్ష మంకి ఉద్యోగాలు దక్కనున్నాయి. కడప, కర్నూలు విమానాశ్రయాల్లో శిక్షణ, పరీక్షలకు గగనతలం అందుబాటులో ఉం. ఫ్లైట్ టెస్ట్ అండ్ ఇంటిగ్రేషన్ బెల్ట్, ఏరోస్ట్రక్చర్ అండ్ ప్రెసిషన్ పార్ట్స్ కాంపొనెంట్ అండ్ ఇంజిన్ ఎంఆర్‌వో హబ్, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, డ్రోన్ టెస్ట్ కారిడార్ ల్యాబ్‌లలో పెట్టుబడి ప్రతిపాదనలు ఉన్నాయి.రక్షణ రంగానికి శ్రీసత్యసాయి జిల్లా కీలకం: రక్షణ రంగ పరికరాల తయారీ రంగంలో శ్రీసత్యసాయి జిల్లా ఎనర్జెటిక్స్, క్షిపణులకు ప్రధాన కేంద్రంగా ఉండగా, దుత్తలూరు, ఓర్వకల్లు ద్వితీయ కేంద్రాలుగా ఉన్నాయి. 2029 నాటికి దేశంలో 34 బిలియన్ డాలర్ల రక్షణ ఉత్పత్తులు ఉంటాయని అంచనా. కాగా ఇందులో 5-7 శాతం తిరుపతి రీజియన్‌లోనే ఉండనున్నాయి. ఎనర్జెటిక్స్, మందుగుండు జోన్, మందుగుండు ప్రూఫ్ రేంజ్, డ్రోన్ టెస్ట్ కారిడార్, డిఫెన్స్ సప్లయర్ పార్క్‌లో ప్రతిపాదిత పెట్టుబడులు రానున్నాయిఎలక్ట్రానిక్స్‌కు హబ్: రాష్ట్రంలో 50 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్, వాటి విభాగాలు తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో 70-80% పెట్టుబడులు తిరుపతి పరిధిలోని శ్రీసిటీ, నాయుడుపేట సెజ్‌లలో ఏర్పాటు చేసే ప్రాజెక్టుల్లో ఉంటాయి. ఎలక్ట్రానిక్స్‌లో భారీ యూనిట్ల ద్వారా వచ్చే పెట్టుబడులలో 98 శాతం ఈ రీజియన్‌లోనే ఉన్నాయి. అప్లయెన్స్ వెండర్ పార్క్, పీసీబీ కామన్ ప్లేటింగ్ అండ్ సీఈటీపీ, పాసివ్ కాంపొనెంట్ పార్క్, ఎలక్ట్రానిక్స్ టెస్ట్ ల్యాబ్, ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపోల్లో పెట్టుబడులు రానున్నాయి.పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు: పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు ప్రధానంగా తిరుపతి రీజియన్‌లోనే ఏర్పాటు అవుతున్నాయి. క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 2029 నాటికి రాష్ట్రంలో 113 డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. అయితే ఇందులో 80 శాతం ఈ రీజియన్‌లో ఉండనున్నాయి. 20 గిగావాట్ల ఇంటిగ్రేటెడ్ సోలార్ చైన్, పంప్స్ అండ్ బ్యాటరీ స్టోరేజ్, గ్రీన్ అమ్మోనియా హబ్, విండ్ కాంపొనెంట్స్ పార్క్‌లలో పెట్టుబడులు రానున్నాయి.అంతరిక్ష ఆర్థిక వ్యవస్థకు మూలం: స్పేస్‌లాంచ్, తయారీ, మరమ్మత్తులు, సేవా రంగాల్లో తిరుపతి రీజియన్ కీలక పాత్ర పోషిస్తుం. దేశంలోని ఏకైక ఆర్బిట్ లాంచ్‌సైట్ ఈ రీజియన్‌లోనే ఉం. తిరుపతి స్పేస్ సిటీలో మొదటి బ్లాక్ కోసం 2,800 ఎకరాలు కేటాయించారు. కాగా గాదంకిలోని ఎన్ఏఆర్ఎల్, తిరుపతి ఐఐటీ, ఐఐఎస్ఈఆర్ ఈ రంగంలో పరిశోధనా కేంద్రాలుగా ఉన్నాయి. కామన్ అసెంబ్లీ టెస్ట్ ఫెసిలిటీ, కమర్షియల్ లాంచ్ కాంప్లెక్స్, లింక్ స్పేస్ టు టూరిజం అండ్ స్కిల్స్, షార్‌కు 6 వరుసల కారిడార్ నిర్మాణంలో పెట్టుబడుల ప్రతిపాదనలు ఉన్నాయి.

రూపాయి ఖర్చు లేకుండా మాతృత్వం గాంధీ ఐవీఎఫ్ సెంటర్‌లో ముగ్గురు శిశువుల జననం

సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో ఉచితంగా అంించిన ఐవీఎఫ్ చికిత్స ద్వారా ఏళ్లుగా సంతానం కోసం ఎదురుచూసిన ముగ్గురు దంపతులకు ఆ ఆనందం దక్కిం. శ్రీగాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్‌తో సంతానం ఏళ్లుగా సంతానం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిం. గతంలో పిల్లలు పుట్టని దంపతుల జీవితాల్లో గాంధీ ఆసుపత్రి కొత్త వెలుగును నింపిం. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తల్లిదండ్రులు కావడంతో వారు ఎంతో సంతోషంతో మునిగిపోయారు. గాంధీ ఆసుపత్రిలోని ఐవీఎఫ్ కేంద్రంలో, వైద్యులు అత్యాధునిక సంతానోత్పత్తి సాంకేతికత ద్వారా ముగ్గురు జంటలకు సంతాన భాగ్యాన్ని క్పంచారు. ప్రైవేట్ వైద్యం ఆర్థికంగా భారంగా మారిన తరుణంలో, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఈ ఐవీఎఫ్ సేవల ద్వారా తమ శ్లదండ్రులు కావాలనే కల నెరవేరడంతో ఆ దంపతులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.16 ఏళ్ల నిరీక్షణ తర్వాత లభించిన వరంవరంగల్‌కు చెంన కారు డ్రైవర్ రాజు (38), ఆయన భార్య దాసరి స్వరూప (35) దంపతులు 16 ఏళ్లుగా పిల్లల కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో వారు ప్రైవేట్ ఆసుపత్రిలో ఐవీఎఫ్ చికిత్స కోసం సుమారు రూ.3--4 లక్షలు ఖర్చు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం రాలేదు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మరిన్ని చికిత్సలు చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న వారికి గాంధీ ఆసుపత్రిలో ఉచితంగా ఐవీఎఫ్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిసిం. ఇక్కడ వైద్యులు అందించిన చికిత్సతో స్వరూప పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు.శ్రీగాంధీ ఆస్పత్రిలో ఐవీఎఫ్‌తో ముగ్గురికి సంతానం పదేళ్లకు కల సాకారమయ్యిందియాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన సెక్యూరిటీ గార్డు విజయ్ కుమార్ (35), ఆయన భార్య పీసరి మాధవి (35) పదేళ్లుగా సంతానం కోసం వేచి చూశారు. ప్రైవేట్ రంగంలో ఐవీఎఫ్ చికిత్సకు అయ్యే భారీ ఖర్చును భరించలేక, వారు గాంధీ ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించారు. ఇక్కడ ఐవీఎఫ్ చికిత్స పొందగా ఈ నెల 18న మాధవి ఆరోగ్యవంతురాలైన ఆడబిడ్డకు జన్మనిచ్చారు. తమకు



అండగా నిలిచిన గాంధీ ఆసుపత్రి వైద్యులకు, నర్సులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.డిసెంబర్‌లో మరో ముగ్గురు జంటలు ఐవీఎఫ్ పద్ధతి ద్వారా సంతానాన్ని పొందే అవకాశం ఉం. ఇప్పటివరకు ఈ కార్యక్రమం ద్వారా తొమ్మి జంటలకు పిల్లలు కగారు. సంతానలేమితో బాధపడుతున్న జంటలు ఆసుపత్రిని సంప్రదించవచ్చు. అక్కడ వైద్యులు వారి పరిస్థితిని పరిశీంచి, వారికి ఐవీఎఫ్ అవసరమా లేక సాధారణ చికిత్సలే సరిపోతాయా అన్నది నిర్ణయిస్తారు - డాక్టర్ ఉషారాణి, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌రైతు కుటుంబంలో ఆనందంవికారాబాద్ జిల్లాకు చెంన అనంతయ్య, శనమ్మ అనే రైతు దంపతులకు వివాహమై తొమ్మిదేళ్లు దాటినా సంతానం కలగలేదు. గతంలో వారు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఐవీఎఫ్ చికిత్స కోసం దాదాపు రూ.3 లక్షలు ఖర్చు చేసినా ఫలితం దక్కలేదు. చివరకు వారు గాంధీ ఆసుపత్రి వైద్యులను సంప్రంచగా అక్కడ చేసిన ఐవీఎఫ్ చికిత్స విజయవంతమైం. ఈ నెల 18న వారికి మగబిడ్డ జన్మించాడు. మరో ముగ్గురు జంటలకు కూడా త్వరలోనే సంతాన భాగ్యం కలిగే అవకాశం ఉంది.

ఎస్వీ అన్నప్రసాద ట్రస్టు రూ.3000 కోట్ల మార్క్ దాటిన విరాళాలు



తిరుమల శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు భక్తుల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. గత రెండేళ్లలో ఈ ట్రస్టుకు ఏకంగా రూ.1100 కోట్ల విరాళాలు అందాయని, టీటీడీకి వచ్చిన మొత్తం విరాళాల్లో 53 శాతానికి పైగా అన్నప్రసాద ట్రస్టుకే లభించాయని టీటీడీ అదనపు ఈవో వెంకయ్యచౌదరి వెల్లడించారు. దీంతో ప్రస్తుతం ట్రస్టు నిధులు సుమారు రూ.3,100 కోట్ల మైలురాయిని చేరుకున్నాయన్నారు.గురువారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సముదాయంలో ఆయుధపూజ ఘనంగా జరిగిం. ఈ సందర్భంగా అదనపు ఈవో వెంకయ్యచౌదరి మాట్లాడుతూ సాధారణ రోజుల్లో 3 లక్షలకు పైగా, బ్రహ్మోత్సవాల్లో రోజుకు 4.60 లక్షల మం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో టీటీడీ పరిధిలోని 65 అనుబంధ ఆలయాల్లోనూ అన్నప్రసాద వితరణ అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు.2 వేల మంతో ప్రారంభం: శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉచిత అన్నప్రసాదాన్ని అంించాలనే లక్ష్యంతో పంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 1985లో అన్నదాన పథకాన్ని ప్రారంభించారు. 2014లో దీనిని శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్‌గా టీటీడీ పేరు మార్చిం. తొలుత 2,000 మంతో ప్రారంభమైన అన్నప్రసాద వితరణ దినదినప్రవర్ధమానమవుతోం. ప్రస్తుతం రోజుకు లక్ష మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే స్థాయికి ట్రస్ట్ అభివృద్ధి చెం.రుచిగా, శుచిగా అన్నప్రసాద వితరణ: ఎస్వీ ట్రస్టుకు గతేడాది నాటికి 9.7 లక్షల మంది దాతలు ఉండగా, వీరిలో రూ.కోటి, అంతకుమించి విరాళమిచ్చిన వారు 139 మంది ఉన్నారు. ఒక్కరోజు అన్నప్రసాద వితరణకు రూ.44 లక్షలు అయ్యే ఖర్చవుతోం. కాగా ఇప్పటివరకు 249 మం దాతలు విరాళం అందజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తిరుమలలో అన్న ప్రసాదంపై టీటీడీ ప్రత్యేక దృష్టి సారించింది. భక్తులకు మరింత రుచిగా, శుచిగా అన్నప్రసాదం వితరణ పాటు భోజనం మెనూలో వడలను కూడా పడ్డిస్తున్నామని గతంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. టీటీడీ అందిస్తోన్న అన్నప్రసాదంపై భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన సామాజిక మాధ్యమం "ఎక్స్"లో పోస్టు చేశారు.ఆయుధపూజ కార్యక్రమంలో టీటీడీ స్పెసిఫైడ్ అథారిటీ ఛైర్మన్, ఈవో ఎం.రవిచంద్ర, సీవీఎస్‌వో మురళీకృష్ణ, అన్నప్రాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై నిట్, ఐఐటీ విద్యార్థుల పరిశోధనలు

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వేదికపై ప్రజెంటేషన



హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్‌ను నిర్వహించారు. ఈ వేదికపై నిట్, ఐఐటీ విద్యార్థులు రోడ్డు భద్రతపై చేసిన పరిశోధనలను ప్రదర్శించారు. 2026ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 2026 రోడ్డు భద్రత అనేది ప్రధానమైన అంశం. పొద్దున లేస్తే చాలు ప్రతి ఒక్కరూ ఏదో ఒక పని మీద బయటికి వెళ్తూనే ఉంటారు. ఈ క్రమంలో వాహనదారులు, పాదచారులకు ఇలా ఎవరికైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు రోడ్డు భద్రతలో ఎప్పటికప్పుడు ఎన్నో మార్పులు చేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సందర్భంగా ప్రముఖ ఐఐటీ, ఎన

రూ.5 లక్షల ఉచిత బీమా.. ఈ పని చేయండి చాలు..!



తెలంగాణ ప్రభుత్వ ప్రజలకు ఉచితంగా రూ.5 లక్షల బీమా అందించేందుకు ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంలో భాగంగా ప్రతి ఒక్క కుటుంబానికి ఉచితంగా రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించనుంది. ఈ పథకం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే.. ప్రతి ఒక్కరికి ఆర్థిక భరోసా ఉండాలని చెబుతున్నారు. కుటుంబ పెద్ద ఆధారపడి ఉన్న కుటంబ సభ్యులకు ఈ పథకం ఉపయోగపడుతుందని చెబుతున్నారు. కాగా ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి గురువారం నాడు సిద్ధిపేటలో ప్రారంభించారు. గురువారం నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ నెల 19 నుంచి డిసెంబర్ 18 వరకు నెల రోజుల పాటు నమోదు ప్రక్రియ కొనసాగనుంది. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వార్డు కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలు, ఆన్‌లైన్ లేదా ఇంటింటి సర్వే ద్వారా వివరాలు నమోదు చేస్తారు. లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించనక్కర్లేదు.. పూర్తి ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుంది. కుటుంబ పెద్దకు ఏదైనా ఆపద వస్తే ఆ కుటుంబం రోడ్డున పడకూడదని ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఎక్కడ ఫుడ్‌సేఫ్టీ కార్డు ఉన్నా ఇక్కడ నమోదు చేసుకునేందుకు వస్తే వారి పేర్లు నమోదు చేయాల్సిందేనని అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. ట్రాఫిక్ ప్రాంతాల్లో పాడ్ కార్ల నెట్‌వర్క్ ఏర్పాటు..! దరఖాస్తు నమోదు చేసే క్రమంలో కుటుంబ పెద్దతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు, నామినీ వివరాలు తప్పకుండా ఇవ్వాలి. దరఖాస్తు ఫారం మొదటి భాగంలో ప్రదేశ వివరాలు కింద లబ్ధిదారుల నివాస ప్రాంత సమాచారాన్ని కోడ్‌లతో సహా తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఇందులో జిల్లా, శాసనసభ నియోజకవర్గం పేరుతో పాటు వాటికి సంబంధించిన ప్రత్యేక కోడ్‌లను పొందుపరచాలి. నివాస ప్రాంతాన్ని గ్రామీణ, పట్టణ విభాగాలుగా విభజించగా, గ్రామీణ ప్రాంతాల వారు మండలం, రెవెన్యూ గ్రామం, గ్రామ పంచాయతీ, వార్డు కోడ్‌లతో పాటు వీధి పేరు, ఇంటి నంబరు రాయాల్సి ఉంటుంది. పట్టణ ప్రాంతాల లబ్ధిదారులు మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, జోన్, సర్కిల్, వార్డు కోడ్‌లు, వీధి పేరు, ఇంటి నంబరు వివరాలను పూర్తిగా ఫిల్ చేయాలి. వీటితో పాటు లబ్ధిదారుడికి ఆహార భద్రతా కార్డు (రేషన్ కార్డు) నంబరు కలిగి ఉంటే దానిని నమోదు చేయడంతో పాటు కులం, మతం వివరాలను నిర్దిష్ట కోడ్‌ల రూపంలో తెలియజేయాల్సి ఉంటుంది. ఫారం రెండో విభాగంలో బీమా దారుడి వివరాలు, ఇతర కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక పట్టికలను ఇచ్చారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. ట్రాఫిక్ ప్రాంతాల్లో పాడ్ కార్ల నెట్‌వర్క్ ఏర్పాటు..!




హైదరాబాద్ లో రోజు రోజుకు ట్రాఫిక్ భారీగా పెరుగుతోంది. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఉంటుంది. ఐటీ కారిడార్ లో కూడా భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ ను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌ను సులభతరం చేయడానికి చర్యలు చేపట్టింది. రోడ్డు మార్గంతో దానిని మెట్రోతో అనుసంధానించడానికి ఉద్దేశించిన ఒక కొత్త రవాణా ప్రాజెక్టు శ్రీకారం చుట్టనుంది. మొదటి దశలో తెలంగాణ ప్రభుత్వం 35 కిలోమీటర్ల డ్రైవర్‌లేని పాడ్ కార్ల నెట్‌వర్క్‌ను ప్రతిపాదించింది. పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ మొదటి దశ కారిడార్ లో కూకట్‌పల్లి నుంచి రాయదుర్గం, బయోడైవర్సిటీ పార్క్ మీదుగా నాలెడ్జ్ సిటీ వరకు నడుస్తుంది. మార్గమధ్యంలో 64 స్టేషన్లు ఉంటాయి. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ అధికారులు నవంబర్ 18న బుధవారం నాడు సచివాలయంలో జరిగిన ఒక సమావేశంలో ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుకు ఈ ప్రణాళికను సమర్పించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా ఒక రూట్ మ్యాప్, కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జాజు వారిని కోరారు. సాధ్యాసాధ్యాల అధ్యయనం నిర్వహించిన 2030 నాటికి ప్రయాణికుల డిమాండ్ 3.94 లక్షలు, 2040 నాటికి 7.96 లక్షలు, 2050 నాటికి దాదాపు 10 లక్షలకు పెరుగుతుందని అంచనా వేసింది. కుప్పకూలుతున్న బంగారం ధరలు.. ఇప్పుడే కొనేయాలా..! ఎలివేటెడ్ ట్రాక్‌లపై చిన్న ఎలక్ట్రిక్ పాడ్‌లను ఉపయోగిస్తుంది. హెచ్ఎంఆర్ఎల్ గ్రూప్ రాపిడ్ ట్రాన్సిట్, ఇతర ప్రత్యామ్నాయాలను కూడా పరిశీలించింది. ఈ రెండు పాడ్ వ్యవస్థలను మెట్రో రైల్, ఆర్టీసీ బస్సు సర్వీసులతో అనుసంధానించనున్నారు. ఈ ప్రాజెక్టును సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో నిర్మించాలని జజు అన్నారు. ట్రాఫిక్ సాంద్రత, ప్రయాణికుల అవసరాల ఆధారంగా మార్గాలను ఎంచుకోవాలని, ఇప్పటికే ఉన్న రవాణా మౌలిక సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన అధికారులను కోరారు. సాంకేతిక నిపుణులు, సాధ్యమయ్యే ప్రాజెక్ట్ భాగస్వాములతో సంప్రదింపులను వేగవంతం చేయాలని ఆయన హెచ్ఎంఆర్ఎల్‌కు సూచించారు. నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించేందుకు పురపాలక పరిపాలన, ఇంధన, పోలీస్, ఆర్టీసీ, దక్షిణ మధ్య రైల్వే, హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తి పరిరక్షణ ఏజెన్సీ (హైడ్రా) వంటి సంబంధిత విభాగాల మధ్య సన్నిహిత సమన్వయం ఉండాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. నవంబర్ 12న ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశం అనంతరం ఈ సమీక్ష జరిగింది. ఆ సమావేశంలో ఆయన, కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ నుంచి దుర్గం చెరువు, రాహేజా మైండ్‌స్పేస్ మీదుగా బయోడైవర్సిటీ మెట్రో స్టేషన్ వరకు పీఆర్‌టీఎస్ కారిడార్‌ను చేపట్టాలని, గచ్చిబౌలిలోని ఐకియా సమీపంలో పీఆర్‌టీఎస్ డిపోతో కూడిన మల్టీలెవల్ పార్కింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

లార్జ్ క్యాప్ ఫండ్లకు టైమొచ్చిందా.. అక్టోబర్ లో రాణించిన ఫండ్లు ఇవే..!



అక్టోబర్ లో వివిధ మ్యూచువల్ ఫండ్ కేటగిరీల పనితీరులో తీవ్రమైన తేడాలు కనిపించాయి. ఆ నెలలో లార్జ్‌క్యాప్ ఫండ్‌లు 9.8 శాతం రాబడిని అందించగా, స్మాల్‌క్యాప్ ఫండ్‌లు కేవలం 0.7 శాతం రాబడిని ఇచ్చాయి. మరోవైపు మిడ్‌క్యాప్ ఫండ్‌లు 4 శాతం రాబడిని అందించాయి. ఈ మార్పు రాబడులలోనే కాకుండా పెట్టుబడులు స్వీకరించడంలో కూడా స్పష్టంగా కనిపిస్తోంది. లార్జ్‌క్యాప్ ఫండ్‌లలోకి పెట్టుబడులు పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఫండ్‌లలోకి పెట్టుబడులు తగ్గాయి. దీనివల్ల పెట్టుబడిదారులు స్మాల్‌క్యాప్ ఫండ్‌లపై తమ ఉత్సాహాన్ని కొంత కోల్పోయి, పెద్ద కంపెనీల షేర్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. వాలమ్ క్యాపిటల్ అడ్వైజర్స్ వారి నివేదిక ప్రకారం గత నెలలో భారతీయ ఈక్విటీలు బలంగా పుంజుకున్నాయి. ఈ కాలంలో భారతీయ ఈక్విటీ ఫండ్‌లు సగటున 6 శాతం రాబడిని అందించాయి. అదే సమయంలో గ్లోబల్ ఈక్విటీ ఫండ్‌లు 6.5 శాతం క్షీణించగా, బంగారం, వెండి వంటి విలువైన లోహాలలో పెట్టుబడి పెట్టే ఫండ్‌లు 7.7 శాతం పడిపోయాయి. గత నెలలో భారతీయ ఈక్విటీ ఫండ్లలోకి నికర పెట్టుబడుల ప్రవాహం రూ.39,071 కోట్ల నుంచి రూ.40,410 కోట్లకు పెరిగిందని నివేదిక పేర్కొంది. గత నెలలో మ్యూచువల్ ఫండ్ వర్గాల మధ్య పనితీరు అంతరం గణనీయంగా పెరిగింది. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా.. అయితే ఈ పని చేయండి..! లార్జ్‌క్యాప్ ఫండ్లు 9.8 శాతం రాబడిని అందించగా, మిడ్‌క్యాప్ ఫండ్లు 4 శాతం, స్మాల్‌క్యాప్ ఫండ్లు కేవలం 0.7 శాతం రాబడిని అందించాయి. అంటే ఒకే నెలలో లార్జ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్ల రాబడుల మధ్య అంతరం 9.1 శాతం పాయింట్లుగా ఉంది. భారతీయ ఈక్విటీలలోకి విదేశీ పెట్టుబడిదారులు తిరిగి రావడం ఈ ర్యాలీ వెనుక ఉన్న ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉంది. వారి కొనుగోళ్లు ఎక్కువగా పెద్ద కంపెనీల షేర్లలోనే కేంద్రీకృతమయ్యాయి. అందువల్ల ఈ మార్కెట్ ర్యాలీ అన్ని కంపెనీలకు ఏకరీతిగా ప్రయోజనం చేకూర్చలేదు. పెద్ద కంపెనీల స్టాక్‌లు బలమైన కొనుగోళ్లను ఆకర్షించగా చిన్న కంపెనీలు వెనుకబడ్డాయి. పెట్టుబడి ప్రవాహాలు కూడా మారుతున్న ధోరణిని సూచిస్తున్నాయి. లార్జ్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు ఒక నెలలో దాదాపు 44 శాతం పెరిగి.. ర.9,634 కోట్ల నుంచి రూ.13,887 కోట్లకు చేరింది. దీనికి భిన్నంగా స్మాల్‌క్యాప్ ఫండ్లలోకి వచ్చే నికర పెట్టుబడులు రూ.8,071 కోట్ల నుంచి రూ.5,152 కోట్లకు తగ్గాయి. అంటే దాదాపు 36 శాతం క్షీణత నమోదైంది. దీని అర్థం పెట్టుబడిదారులు స్మాల్‌క్యాప్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం మానేశారని కాదు. అక్టోబరు నెలలో కూడా ఈ విభాగంలోకి రూ.5,000 కోట్లకు పైగా నికర పెట్టుబడులు వచ్చాయి. అయితే, అంతకుముందు నెలతో పోలిస్తే పెట్టుబడిదారుల ఆసక్తి స్పష్టంగా తగ్గింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ ఐపీఓ ప్రారంభం.. దరఖాస్తు చేసుకోవాలా..!




ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా అనుబంధ సంస్థ అయిన మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ ఐపీఓ గురువారం ఓపెన్ అయింది. ఈ ఐపీఓ ద్వారా కంపెనీ రూ.8,981.12 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఒక్కో షేరుకు రూ.129 నుంచి రూ.136 వరకు ధరల శ్రేణిని నిర్ణయించింది. భారతదేశంలోని అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థల్లో ఒకటైన వీజూలో వాటాను పొందే అవకాశం ఈ ఐపీఓ ద్వారా పెట్టుబడిదారులకు లభిస్తుంది. 2026 ఆర్థిక సంవత్సరంలో (26) దేశీయ బొగ్గు ఉత్పత్తిలో ఈ సంస్థ వాటా 21 శాతంగా ఉంది. ఈ ఐపీఓ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ఉండనుంది. ఇందులో విక్రయించే షేర్లు కోల్ ఇండియాకు చెందినవి, కాబట్టి ఈ ప్రక్రియ ద్వారా వచ్చే ఆదాయం మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ కి దక్కదు. ఈ ఐపీఓ నవంబర్ 19న ప్రారంభమై, నవంబర్ 23న ముగుస్తుంది. ఇది బుక్-బిల్ట్ ఇష్యూ. అంటే పెట్టుబడిదారులు నిర్ణీత ధరల శ్రేణిలో తమ బిడ్లను దాఖలు చేయవచ్చు. బిడ్డింగ్ ప్రక్రియ పూర్తయ్యాక తుది ధరను నిర్ణయిస్తారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ.2గా ఉంది. ఈ ఐపీఓలో మొత్తం 661,836,300 ఈక్విటీ షేర్లు ఉన్నాయి. పెట్టుబడిదారులు కనీసం 110 షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి. గరిష్ట ధర రూ.136 చొప్పున లెక్కిస్తే రిటైల్ పెట్టుబడిదారులకు ఒక లాట్ ధర రూ.14,960 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. 10 శాతం పెరిగిన ఎల్టీ ఫుడ్స్ స్టాక్.. ఐదేళ్లలో 545 శాతం రాబడి..! ఈ ఇష్యూలో కొంత భాగాన్ని అర్హులైన ఉద్యోగుల కోసం, ఇప్పటికే కోల్ ఇండియాలో వాటాలు కలిగి ఉన్న వారి కోసం కేటాయించారు. ఉద్యోగులకు ఒక్కో షేరుపై రూ.6 రాయితీ కూడా లభిస్తుంది. మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ షేర్లు బీఎస్ఈ, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లలో లిస్ట్ కానున్నాయి. పబ్లిక్ ఇష్యూ ప్రారంభానికి ముందే యాంకర్ బుక్ ద్వారా సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి ఈ ఐపీఓకు మంచి స్పందన లభించింది. నవంబర్ 18న 53 ఫండ్లకు ఒక్కో షేరును రూ.136 చొప్పున మొత్తం 16,87,68,255 షేర్లు కేటాయించారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ రూ.2,295.2 కోట్లను సమీకరించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యాంకర్ కేటాయింపులో అతిపెద్ద పెట్టుబడిదారుగా నిలిచింది. ఎల్ఐసీ దాదాపు రూ.568 కోట్ల విలువైన షేర్లు కేటాయించింది. నిప్పాన్ లైఫ్ ఇండియా ట్రస్టీ రూ.500 కోట్ల విలువైన షేర్లను పొందింది. వీటితో పాటు అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్, మరికొన్ని దేశీయ బీమా, మ్యూచువల్ ఫండ్ సంస్థలు కూడా ఇందులో పాల్గొన్నాయి. 1992లో స్థాపించిన మహానది కోల్‌ఫీల్డ్స్, కోల్ ఇండియా ప్రధాన అనుబంధ సంస్థలలో ఒకటిగా ఉంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

గుడ్ న్యూస్ చెప్పిన ఈపీఎఫ్ఓ.. రిటైర్డ్ తర్వాత సిస్టమ్యాటిక్ విత్‌డ్రాకు అవకాశం..



ఉద్యోగం చేసే దాదాపు అందరికీ పీఎఫ్ ఖాతా ఉంటుంది. ఉద్యోగులు తమ జీతం నుంచి కొంత మొత్తాన్ని పీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. అంతే మొత్తంలో యాజమాన్యం కూడా జమ చేస్తోంది. ఈ మొత్తంలో ఈపీఎస్ కూడా ఉంటుంది. ఉద్యోగి జీతం మొత్తం పీఎఫ్ ఖాతాలో జమ అవుతుంది. యాజమాన్యం చెల్లించిన మొత్తంలో కొంత పీఎఫ్ ఖాతాకు, మిగతాది ఈపీఎస్ లో జమ అవుతుంది. పీఎఫ్ సొమ్మును అత్యవసర పరిస్థితిల్లో కొంత మొత్తం విత్ డ్రా చేసుకోవచ్చు. లేదా అలాగే ఉంచుకోవచ్చు. ఈ డబ్బులన్నీ ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత వస్తాయి. అయితే ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన తర్వాత పీఎఫ్ సొమ్మంతా ఒక్కసారిగా వచ్చేస్తుంది. ఈపీఎస్ లో ఉన్న మొత్తం ప్రకారం నెలనెలా పింఛన్ వస్తుంది. అయితే ఇప్పుడు ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం తీసుకుంది. పీఎఫ్ డబ్బులు రిటైర్మెంట్ తర్వాత ఒక్కసారిగా కాకుండా.. నెలనెలా విడతలవారీగా పొందే సిస్టమ్యాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్ కి ఈపీఎఫ్ఓ ఆమోదం తెలిపింది. పదవీ విరమణ తర్వాత ఆర్థిక అవసరాలను సక్రమంగా నిర్వహించుకునేందుకు ఇది ఖాతాదారులకు అద్భుతమైన అవకాశమని నిపుణులు చెబుతున్నారు. తొలి దశలో 55 ఏళ్లు పైబడిన 6లక్షల 30వేల మంది ఈపీఎఫ్ఓ సభ్యులకు ఈ సదుపాయం వల్ల లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఉద్యోగులకు గుడ్ న్యూస్.. విత్ డ్రా పరిమితిని 75 శాతం నుంచి 90 శాతానికి పెంపు..! ద్వారా రిటైరైన సభ్యులు తమ మొత్తం పీఎఫ్ సొమ్మును ఒకేసారి తీసుకోకుండా.. క్రమం తప్పకుండా వాయిదాల రూపంలో విత్‌డ్రా చేసుకోవచ్చని చెబుతున్నారు. ఇలా తీసుకోగా మిగిలిన బ్యాలెన్స్ ఈపీఎఫ్ వ్యవస్థలోనే ఉండి.. ప్రభుత్వం అందించే వడ్డీ వస్తూనే ఉంటుందని వివరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల సీనియర్ సిటిజన్లు ఎఫ్డీలో డిపాజిట్ చేయకుండా పీఎఫ్ లోనే డబ్బులు ఉంచుకునే అవకాశం ఉంది. ఇందులో అనేక సౌకర్యవంతమైన ఆప్షన్లు ఉన్నట్లు తెలుస్తోంది. కార్పస్ నుంచి నిర్దిష్ట వ్యవధిలో విత్‌డ్రా చేసుకోవడం, కొంత మొత్తాన్ని ముందుగానే తీసుకుని మిగిలిన దానిపై వాయిదాలు పొందడం లేదా కేవలం వచ్చే వడ్డీని మాత్రమే తీసుకునే వెసులుబాటును కల్పించారు. రిటైర్మెంట్ తర్వాత కూడా స్వచ్ఛందంగా పీఎఫ్‌లో జమ చేసే మార్గాలను ఈ ఫ్రేమ్‌వర్క్ తీసుకువచ్చే అవకాశం ఉంది. పేరోల్ ద్వారా అదనపు డబ్బు జమ, నేరుగా డిపాజిట్లు, డిజిటల్ పేమెంట్ల ద్వారా చిన్న మొత్తాల జమ వంటివి ఇందులో భాగం అయ్యే అవకాశం ఉంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

గుడ్ న్యూస్.. నవంబర్ 26న బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ..!



ఎన్నో ఏళ్లుగా పెన్షన్ కోసం ఎదురు చూస్తున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో కొత్తగా 4,63,857 మందికి చేయూత పింఛన్ మంజూరు చేసింది. కొత్త పెన్షన్లు మంజూరు అయిన వారికి నవంబర్ 12 నుంచి 18 మధ్య మంజూరు పత్రాలు జారీ చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు పింఛన్ మంజూరు పత్రాలు అందించారు. కొత్తగా పింఛన్ మంజూరు అయిన వారికి ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ శుభవార్త చెప్పారు. నవంబర్ 26న కొత్త పింఛన్ మంజూరు అయిన 4,63,857 మందికి పెన్షన్ మొత్తాన్ని బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాత వారితో పాటు కొత్తవారికి పెన్షన్ డబ్బులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నారు. కొత్తగా 4,63,857 చేయూత పెన్షన్లు డబ్బులు జమ చేయనుండగా.. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. పింఛన్లలో వితంతువులకే సింహభాగం దక్కింది. మొత్తం కొత్త లబ్ధిదారుల్లో దాదాపు 60 శాతం అంటే 2,77,894 మంది వితంతువులకు ప్రభుత్వం కొత్తగా పింఛన్లు ఇచ్చింది. 1,00,224 మంది దివ్యాంగులకు కొత్త పింఛన్లు మంజూరు చేసింది. 53,844 మంది ఒంటరి మహిళలు, 27,444 మంది గీత కార్మికులు, 4,451 మంది చేనేత కార్మికులకు కొత్త పెన్షన్లు వచ్చాయి. ఉచితంగా రూ.5 లక్షల బీమా.. ఇలా దరఖాస్తు చేసుకోండి..! మొదటగా నవంబర్ 19న బ్యాంకు ఖాతాల్లో పింఛన్ డబ్బులు జమ చేయాలని భావించారు. కానీ అనివార్య కారణాల వల్ల నవంబర్ 26న పింఛన్ డబ్బులు జమ చేయనున్నారు. కొత్త పింఛన్ల మంజూరులో హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా 35,730 పింఛన్లు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా 30,232, నల్గొండ జిల్లా 26,546, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 25,671, ఖమ్మం జిల్లాకు 22,801 పెన్షన్లు మంజూరయ్యాయి. అత్యల్పంగా ములుగు జిల్లాలో కేవలం 4,087 కొత్త పింఛన్లు మాత్రమే వచ్చాయి. వితంతు పించన్లు-24,956, ఒంటరి మహిళా పించన్లు-4,714 హైదరాబాద్‌లోనే అత్యధికంగా మంజూరయ్యాయి. దివ్యాంగుల పించన్లు(7,007), గీత కార్మికుల పించన్ల (3,492) లో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో నిలవగా, చేనేత కార్మికుల పింఛన్లు యాదాద్రి భువనగిరి (932), రాజన్న సిరిసిల్ల (910) జిల్లాల్లో ఎక్కువగా వచ్చాయి. నవంబర్ 26న కొత్త పింఛన్ల డబ్బులు జమతో పాటు ఇందిరమ్మ చీరలు కూడా పంపిణీ చేయనున్నారు. కోటి మంది మహిళలకు చీరలు అందించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

జీరో కట్స్‌తో సెన్సార్ పూర్తి చేసుకున్న సల్మాన్ ఖాన్ 'మాతృభూమి'.. విడుదల ఎప్పుడంటే?



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'మాతృభూమి' ('మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్') చిత్రం సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి ఖ/యూ 16+ సర్టిఫికెట్ జారీ చేసింది. ఎలాంటి కట్స్ సూచించకుండానే సినిమాకు క్లియరెన్స్ లభించడం విశేషం. ఈ చిత్రం మొత్తం నిడివి 2 గంటల 34 నిమిషాల 12 సెకన్లుగా ఖరారైంది. తొలుత నవంబర్ 20న విడుదల చేయాలనుకున్నప్పటికీ, కొన్ని కారణాలతో వాయిదా పడింది. తాజాగా ఈ చిత్రాన్ని డిసెంబర్ 4, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నారు. 2020 గల్వాన్ లోయ ఘర్షణ నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందించారు. దేశ రక్షణ కోసం పోరాడే సైనికాధికారి కల్నల్ సంతోష్ బాబు పాత్రలో సల్మాన్ ఖాన్ నటించగా, కుటుంబ బాధ్యతలను నిలబెట్టే భార్య పాత్రలో చిత్రాంగదా సింగ్ కనిపించనున్నారు. వీరిద్దరి త్యాగం, భావోద్వేగాల చుట్టూ కథ సాగుతుంది. మొదట ఈ సినిమాను 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' పేరుతో ప్రకటించగా, మార్చి 2026లో 'మాతృభూమి'గా మార్చారు. ప్రభుత్వ ఒత్తిడితో స్క్రిప్ట్‌లో మార్పులు చేశారన్న వార్తలను సల్మాన్ ఖాన్ ఖండించారు.

'దళపతి' సీన్ రీక్రియేట్ చేసిన అనిల్ రావిపూడి



వినూత్న ప్రమోషన్లతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడంలో దర్శకుడు అనిల్ రావిపూడి ఎప్పుడూ ముందుంటారు. తాజాగా తన కొత్త సినిమా 'జనవరి 12 విడుదల' ప్రమోషన్లను కూడా అదే తరహాలో ప్రారంభించారు. ఈ సినిమాలోని పాటల సందడిని రేపటి నుంచి మొదలుకానుందని వినూత్నంగా ప్రకటించారు.

దళపతి సినిమాలోని ఇందుకోసం సూపర్‌స్టార్ రజనీకాంత్, శోభన నటించిన 'దళపతి' సినిమాలోని ఓ ఫేమస్ సన్నివేశాన్ని నటి కృతిశెట్టితో కలిసి రీక్రియేట్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయగా.. అది నెట్టింట వైరల్‌గా మారింది. ఇది చూసిన నెటిజన్లు 'మళ్లీ కొత్త కాన్సెప్టా అనిల్ భయ్యా.. ఈ సారి రజనీసార్‌నే వాడేశారు'గా అంటూ కామెంట్స్ పెడుతున్నారు. కాగా ఇంతకముందు వివాహ భోజనంబు చిత్రంలోని సుత్తి వీరభద్రరావు, బ్రహ్మానందం మధ్య బీచ్‌లో జరిగే ఓ సన్నివేశాన్నిమ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాశ్‌కుమార్‌తో రీక్రియేట్ చేశారు. వెంకటేశ్, కల్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో కీర్తి సురేశ్, కృతి శెట్టి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీని సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతమందిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

మాస్ యాక్షన్ విందుతో బెల్లంకొండ 'టైసన్ నాయుడు' టీజర్.!



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రధాన పాత్రలో, దర్శకుడు సాగర్ కె. చంద్ర తెరకెక్కిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టైసన్ నాయుడు'. ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో పవర్‌ఫుల్ లుక్‌తో కనిపించనున్నారు. నేహా శెట్టి, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో నరేష్, రావు రమేష్, సునీల్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'మదరాసి రబ్బరు బొమ్మ' పాటకు మంచి స్పందన లభించగా, తాజా టీజర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. త్వరలోనే చిత్ర విడుదల తేదీపై మేకర్స్ అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.

మెన్స్ డే స్పెషల్.. 'రాపో23' ప్రీ-లుక్ వైరల్!

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన కెరీర్‌లోనే ఒక పెద్ద సాహసానికి సిద్ధమయ్యారు. ఇప్పటివరకు హీరోగా అలరించిన ఆయన, ఇప్పుడు తొలిసారిగా కథ రాసి, దర్శకత్వం వహిస్తూ నటిస్తున్న 'రాపో23' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా, నియో-నోయిర్ శైలిలో రూపొందుతున్న ఈ సినిమాపై ఆరంభం నుంచే మంచి ఆసక్తి నెలకొంది.

నేడు అంతర్జాతీయ పురుషుల దినోత్సవం (ఇంటర్నేషనల్ మెన్స్ డే) సందర్భంగా రామ్ పోతినేని ఈ సినిమా నుంచి ఒక ఆసక్తికరమైన ప్రీ-లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. "ది స్టోరీ ఆఫ్ ఎ లోన్ వుల్ఫ్" అనే క్యాప్షన్‌తో వచ్చిన ఈ పోస్టర్‌లో రామ్ తనదైన శైలిలో, కొత్త లుక్‌తో కనిపిస్తూ అభిమానుల్లో జోష్ నింపారు. తన దారిని తానే ఎంచుకుంటూ, ప్రపంచాన్ని ఒంటరిగా ఎదుర్కొనే స్వతంత్ర వ్యక్తిగా ఈ పాత్రను ఆయన పరిచయం చేశారు. ఈ పోస్టర్ ద్వారా అందరికీ మెన్స్ డే విషెస్ చెప్పిన చిత్రబృందం, త్వరలోనే సినిమా ఫస్ట్ లుక్ మరియు టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. దీంతో ఈ సినిమా టైటిల్ ఏంటి, టీజర్ ఎలా ఉండబోతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై రామ్ సోదరుడు కృష్ణ పోతినేని ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. సామ్ సి.ఎస్. సంగీతం అందిస్తుండగా, ఎస్. తిరునావుక్కరసు సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూస్తున్నారు. దర్శకుడిగా, నటుడిగా రామ్ పోతినేని ఈ సినిమాతో ఎలాంటి కొత్త అనుభూతిని పంచుతారో చూడాలి.

20 రోజులకే ఓటీటీలోకి వచ్చేసిన విశ్వక్ సేన్ 'కల్ట్' స్ట్రీమింగ్ ఎందులో అంటే?



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ స్వీయ దర్శకత్వంలో నటించిన సైకలాజికల్ స్లాషర్ థ్రిల్లర్ 'కల్ట్' అనూహ్యంగా ఓటీటీలోకి వచ్చేసింది. థియేటర్లలో విడుదలైన కేవలం 20 రోజులకే ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రావడం విశేషం. ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రేక్షకులకు అందుబాటులో ఉంది. 2026 అక్టోబర్ 30న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, మిశ్రమ స్పందనల మధ్య థియేటర్ రన్ పూర్తి చేసుకున్న వెంటనే ఓటీటీలోకి అడుగుపెట్టింది. కథ విషయానికి వస్తే, ఒక భారీ పార్టీ వేడుకగా మొదలైన సంబరం, వరుస హత్యలు మరియు ఉత్కంఠభరిత పరిణామాలతో ప్రమాదకరంగా మారుతుంది. ఆ పరిస్థితుల్లో డీఎస్పీ సంకల్ప్ నాయక్ పాత్రలో విశ్వక్ సేన్ ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నారు, అసలు మిస్టరీ ఏంటి అనే ఆసక్తికర అంశాలతో ఈ స్లాషర్ థ్రిల్లర్ సాగుతుంది. విశ్వక్ సేన్ సరసన గాయత్రీ భరద్వాజ్ హీరోయిన్‌గా నటించగా, తారక్ పొన్నప్ప, మురళీ శర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, ప్రజ్ఞ కీలక పాత్రల్లో కనిపించారు. తరుణ్ భాస్కర్ సంభాషణలు అందించగా, రవి బస్రూర్ సంగీతం సమకూర్చారు. తారక్ సినిమాస్ ఎల్ఎల్పీ, వన్మయే క్రియేషన్స్ బ్యానర్లపై సందీప్ కాకరాల, కరాటే రాజు ఈ చిత్రాన్ని నిర్మించారు. థియేటర్లలో మిస్సయిన వారు లేదా కొత్త స్లాషర్ థ్రిల్లర్ జోనర్‌ను ఇష్టపడే ప్రేక్షకులు ఇప్పుడు ఇంట్లోనే అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు.



PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040